

భారత దేశ రాజకీయాలలో సూపర్ స్టార్, తెలుగు జాతి గర్వించదగ్గ ఆణిముత్యం చంద్రబాబు. భారత దేశంలో ఆయనకు ఉన్న క్రేజు ఏ నాయకులకు లేదు. చంద్రబాబు ఒక వ్యక్తి కాదు సామూహిక శక్తి. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు సమపాళ్లలో అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ


బుధవారం 29.04.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 7 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00



# ఏపీ టెక్ చరిత్రలో నవశకం



- విశాఖలో గూగుల్ 'ఏఐ' హబ్!
- దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా విశాఖ గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్
- ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు... ఇకపై ఉత్తరాంధ్రకే వలసలు
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌కు గూగుల్ క్లౌడ్ సహకారం
- గూగుల్ రాకకు లోకేష్ చొరవ చూపారు... ప్రధాని సహకరించారు
- పెట్టుబడుల్లోనే కాదు... ప్రాజెక్టుల గ్రౌండింగులోనూ ఏపీనే నెంబర్-1
- గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- జూన్ 1న విశాఖ రైల్వేజోన్‌కు నోటిఫికేషన్ ఇస్తామన్న రైల్వేమంత్రికి ధన్యవాదాలు తెలిపిన సీఎం

**విశాఖపట్నం(జర్నలిస్ట్ ఫైల్) :** సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. విశాఖలో ఏర్పాటు చేయబోతున్న సెంటర్ ద్వారా దేశానికే గ్రోత్ ఇంజిన్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ రంగంలో ఏపీలో కొత్త శకానికి శ్రీకారం చుడుతున్న రోజుగా 2026 ఏప్రిల్ 28వ తేదీ గుర్తుండిపోతుందని చెప్పారు. గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఏర్పాటుకు మంగళవారం విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రా, క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్, భారతీ ఎంటర్ ప్రైజెస్ వైస్ చైర్మన్ రాకేష్ మిట్టల్, అదానీ గ్రూప్ చైర్ పర్సన్ జీత్ అదానీ, గూగుల్ ఇండియా ప్రతినిధి ప్రీతి లొబానా పాల్గొన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్ ట్రా భాగస్వామ్యంతో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో క్లౌడ్ డేటా సెంటర్ ను గూగుల్ ఏర్పాటు చేస్తోంది. 1 గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నారు. తర్లువాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు 601 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు గూగుల్ ఎక్స్ పీరియెన్స్ జోన్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఏపీ చరిత్రలో కొత్త టెక్ శకానికి శ్రీకారం చుడుతున్న రోజు ఇది. గూగుల్ రాక విశాఖకే కాదు ఏపికి ఓ గేమ్ చేంజర్. 30 ఏళ్ల క్రితం సైబరాబాద్ నగరాన్ని ఐటీ సిటీగా నిర్మాణం చేస్తే సంపద సృష్టికి కేంద్ర అయ్యింది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో భారత చరిత్రలో 2026 ఏప్రిల్ 28వ తేదీ శాశ్వతంగా నిలిచిపోతుంది. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో టెక్నాలజీ రంగంలో ఏపీ తలెత్తుకుని నిలబడుతుంది. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దేశానికి ఏఐ డేటా గేట్ వేగా ఏపీ నిలుస్తుంది. సెర్చ్ ఇంజన్‌గా మొదలైన గూగుల్ సంస్థ... భారత్ గ్రోత్ ఇంజన్‌గా మారుతుంది. ప్రతీ ఒక్కరూ గూగుల్‌లో సెర్చ్ చేస్తే గూగుల్ ఏపీని సెలెక్ట్ చేసుకుంది"అని ముఖ్యమంత్రి చెప్పారు.

**సీఎంఓ సెక్రటరీగా గూగుల్ ఏఐ అసిస్టెంట్ :** "ఏపీ ప్రభుత్వం అందిస్తున్న స్పీడ్ ఆఫ్ గవర్నెన్సుకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ నుంచి కూడా సహకారం తీసుకుంటాం. సీఎంఓలోని నలుగురు కార్యదర్శులతో పాటు నాకు కొత్తగా ఏఐ అసిస్టెంట్ కూడా సుపరిపాలన అందించేందుకు సహకారం అందిస్తుంది. గూగుల్ రావటంతో విశాఖలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఉత్తరాంధ్ర అంటే గతంలో వలసలు, వెనకబాటుతనం, నిరుద్యోగం కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది.

# ఏఐ విప్లవానికి వైజాగ్ పునాది

- భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది
- మన భవిష్యత్ నిర్మించడానికి వైజాగ్ సిద్ధంగా ఉంది
- 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖను తీర్చిదిద్దుతాం
- పదేళ్లలోనే విశాఖ శరవేగంగా అభివృద్ధి సాధిస్తుంది
- అద్భుతమైన ప్రయాణానికి ఇది ఆరంభం మాత్రమే
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం
- విశాఖ నోవాటెల్ హోటల్ లో జరిగిన భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్ లో మంత్రి నారా లోకేష్




**విశాఖపట్నం(జర్నలిస్ట్ ఫైల్) :** ఈ రోజు కేవలం విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభం మాత్రమే కాదని, భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయానికి నాంది అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 'భారతదేశ ఏఐ కారిడార్ ను ఉమ్మడిగా నిర్మించడం అనే అంశంపై' గూగుల్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్ లో జరిగిన భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్ లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారతదేశ డిజిటల్ ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ కు ఇది కీలకమైన మలుపు. విశాఖపట్నం.. మనం ప్రేమగా వైజాగ్ అని పిలిచే ఈ నగరం సాధారణ నగరం కాదు. దశాబ్దాలుగా ఇది భారతదేశానికి ఒక గేట్ వేలా పనిచేస్తోంది. భారతదేశంలోని ఖనిజ సంపదను ప్రపంచానికి అనుసంధానించింది. ఈ నగరం ఉక్కుతో నిర్మితమైంది. కానీ ఈ రోజు మనం విశాఖ పునాదులను ఏఐ విప్లవంపై నిర్మించబోతున్నాం. విశాఖ మన దేశ భవిష్యత్తును నిర్మించబోతోందని నేను బలంగా విశ్వసిస్తున్నాను.

**విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతుంది :** మనం ఈ రోజు ఒక చరిత్రాత్మక మలుపు వద్ద ఉన్నాం. ప్రపంచం రోజురోజుకీ మారుతోంది. ప్రపంచం భారీ పరిశ్రమల నుంచి డిజిటల్ మౌలిక సదుపాయాల వైపు, తయారీ నుంచి మెషిన్ ఇంటెలిజెన్స్ వైపు మారుతోంది. ఈ ప్రయాణంలో వైజాగ్ మళ్లీ అభివృద్ధి చెందుతోంది. గూగుల్ ఏఐ హబ్ ప్రారంభంతో ఈ మార్పును మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో పాటు ఒక గిగా వాట్ డేటా సెంటర్ ఎకోసిస్టమ్ ఏర్పాటుకానుంది.

మిగతా 2లో...

# లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ



- వ్యవసాయ, ఆక్వా ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైళ్లు అవసరం
- ఈస్ట్-వెస్ట్ రైల్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయండి
- ఏపీలోని రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పోర్టుల కనెక్టివిటీకి ప్రథమ ప్రాధాన్యత- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్
- దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం సందర్శించిన సీఎం, రైల్వే మంత్రి

**విశాఖపట్నం(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ నుంచి వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా ఉత్పత్తులను రవాణా చేసేందుకు ప్రత్యేక కంటైనర్ రీఫర్ రైళ్లు అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైల్వే శాఖను కోరారు.

మిగతా 2లో...

# మిషన్ సూర్యఘర్



- వంద రోజుల్లో 6 లక్షల కనెక్షన్లు పూర్తి చేయాలి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

2లో

# ఆక్వా రైతులకు 'కూటమి' భరోసా




- డీజిల్ కొరత లేకుండా పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వాకల్చర్ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,34,617 హెక్టార్లలో ఆక్వాకల్చర్ సాగు జరుగుతోందని, అందులో 1,21,829 హెక్టార్లలో చేపల పెంపకం, 1,12,788 హెక్టార్లలో ఉప్పునీటి సాగు జరుగుతోందని పేర్కొన్నారు. శ్రింప్, సీ బాస్ వంటి వాణిజ్య పంటలు సాగు చేస్తున్న సుమారు 1.2 లక్షల హెక్టార్లకు 24 గంటల నిరంతర విద్యుత్ అవసరం ఉందని మంత్రి తెలిపారు.

మిగతా 2లో...

# విద్యతోనే కురుబల అభివృద్ధి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని, ఆ సామాజిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వలక్ష్యమన్నారు. టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చాటిన కురుబ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులను జిల్లాల వారీగా ఆ సామాజిక వర్గానికి చెందిన సంఘాలు సత్కరించాలని సూచించారు.

మిగతా 2లో...

# ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో నిఘానేత్రం!

- ఫైనల్ ఎగ్జామ్స్ మాల్ ప్రాక్టీస్ కు పాల్పడుతూ దొరికిన 20 మంది వైద్య విద్యార్థులు!
- చీటీలు, ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచీల సాయంతో కాపీయింగ్
- సెల్ ఫోన్ వాడుతూ దొరికిన ఇద్దరు ఇన్విజిలేటర్లు!
- 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్' పనితీరుపై సమీక్ష జరిపిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- పరీక్షల్లో పారదర్శకత విషయంలో రాజీపడొద్దని అధికారులకు మంత్రి స్పష్టీకరణ



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** వైద్య విద్య వార్షిక పరీక్షల్లో మాల్-ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న వారు కెమెరాల నిఘా కళ్లకు దొరికిపోతున్నారు. ఎంబీబీఎస్, పీజీ, డెంటల్, ఆయుష్ విద్యార్థుల్లో ఇప్పటివరకు 20 మంది కాపీయింగ్ కు పాల్పడుతూ అడ్డంగా దొరికారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు వైద్య, ఆరోగ్య శాఖ గత జనవరిలో కొత్తగా ప్రారంభించిన 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్'లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కెమెరాల ద్వారా పరీక్షలు రాసే విద్యార్థుల కదలికలను నిశితంగా గమనిస్తున్నారు. ఈ క్రమంలో రహస్యంగా చీటీల ద్వారా విద్యార్థులు జవాబులు రాస్తూ కెమెరాల కళ్లకు దొరికిపోతున్నారు. ప్రవేశ మార్గాల్లో తనిఖీలు దాటుకుని పలువురు విద్యార్థులు సెల్ ఫోన్ లను సైతం ఎగ్జామినేషన్ హాళ్లల్లోనికి తీసుకొచ్చి పట్టుబడ్డారు. నిషిద్ధ స్మార్ట్ వాచీల సాయంతో కూడా జవాబులు రాసేందుకు ప్రయత్నించిన విద్యార్థులు సైతం కెమెరాలకు చిక్కారు. దేశంలో కర్ణాటక అనంతరం ఆంధ్రప్రదేశ్ లో వైద్య విద్య పరీక్షల్లో పారదర్శకత పెంచేందుకు

మిగతా 3లో...



# ఉత్తరాంధ్రకు సాగు జలకళ

- రెండేళ్లలో 11 కీలక ప్రాజెక్టులు పూర్తి!
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడమే లక్ష్యం
- కరువుప్రాంతాలకు ప్రయోజనం కల్గించే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి
- ఉత్తరాంధ్రప్రాజెక్టుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రానున్న రెండేళ్లలో 2000 కోట్లు ఖర్చు చేసి ఉత్తరాంధ్రలో 11 కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించినట్లు జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు చెప్పారు.

మిగతా 2లో...

# డీజిల్ కొరతపై పుకార్లు నమ్మొద్దు

- డీజిల్, పెట్రోల్‌పై ఆ పార్టీ పుకార్లతో ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోంది
- ఆ పార్టీ నాయకులు నెగటివ్ ప్రచారంతో ప్రభుత్వంపై అపోహలు కల్పించే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపణ
- ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి సంస్థలు పెట్టుబడులు, గూగుల్ త్వరలో ప్రారంభం
- రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని స్పష్టం
- డీజిల్ కొరత వార్తలు పుకార్లేనని, తాత్కాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఆయిల్ కంపెనీలతో సమన్వయం ద్వారా సరఫరా మెరుగుదలకు కృషి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ప్రతిపక్షం లేకపోవడం వల్ల ప్రజల్లో లేనిపోని అపోహలు కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి విమర్శించారు. కృష్ణా జిల్లా పామర్రు మండలం కారకంపాడు గ్రామంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి కొలుసు పార్థ సారథి మాట్లాడుతూ, ఆ పార్టీ నాయకులు నెగటివ్ ప్రచారం ద్వారా ప్రభుత్వంపై అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రం లో పెట్టుబడుల వెల్లువలా వచ్చి పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. గూగుల్ సంస్థ కూడా త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే రూ. 9.8 లక్షల కోట్ల పెట్టుబడులు పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు.

డీజిల్ కొరతపై వస్తున్న వార్తలు పుకార్లేనని పేర్కొంటూ, కొన్ని జిల్లాల్లో తాత్కాలిక ఇబ్బందులు

మిగతా 2లో...

# ఏపీ టెక్ చరిత్రలో నవశకం




(మొదటి పేజీ తరువాయి)

ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకే వలస వస్తారు. ట్యాలెంట్ మైగ్రేషన్ ముగిసింది. విశాఖ ఇకపై టాలెంట్‌కు డెస్టినీగా నిలవనుంది. విశాఖకు గూగుల్ సెంటరును తీసుకురావడంలో లోకేష్ చొరవను ప్రశంసిస్తున్నాను. లోకేష్ తొలిసారి గూగుల్ సెంటర్ సందర్శించినప్పుడు విశాఖకు గూగుల్ వస్తుందని ఎవ్వరూ ఊహించలేదు. కానీ ఆ తర్వాత అది సాకారమైంది. గూగుల్ సంస్థ ఇండియాలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని భావించినప్పుడు ప్రధానిని కలిశారు. రాష్ట్రానికి గూగుల్ పెట్టుబడులు పెట్టేందుకు సహకరించాలని కోరారు. గూగుల్ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే... పూర్తిగా సహకరిస్తామని ప్రధాని మోదీ చెప్పారు.. చెప్పినట్టుగానే సహకరించారు. లోకేష్ చొరవ... ప్రధాని సహకారంతో విశాఖలో గూగుల్ ప్రాజెక్ట్ సాకారమైంది. ప్రతిష్టాత్మక అదానీ గ్రూప్, ఎయిర్ టెల్ లాంటి దిగ్గజ సంస్థలు ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తాయి. 2028 సెప్టెంబరు నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రారంభించాలని కోరుతున్నాను. ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ఈ ప్రాంతానికి నీటి సమస్య లేదు. 60 రోజుల్లోనే గోదావరి నీరు విశాఖకు తీసుకువస్తాం."అని సీఎం భరోసా ఇచ్చారు.

**విశాఖకు మరిన్ని హంగులు... :** "ఇప్పుడు విశాఖ గ్లోబల్ సిటీ. గ్లోబల్ సిటీగా మారిన విశాఖకు మరిన్ని హంగులు రాబోతున్నాయి. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పినట్టు... విశాఖ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. జూన్ 1వ తేదీ నుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేస్తున్నందుకు రైల్వే మంత్రికి ధన్యవాదాలు. ఈస్ట్ వెస్ట్ కారిడార్ ను కలపటం ద్వారా ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ పరంగా కూడా అభివృద్ధి చేయవచ్చు. జూలైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభింప చేస్తాం. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నుంచి కూడా తొలి షిప్ మెంట్ ఎగుమతి అవుతుంది. రెన్యూ పవర్ ద్వారా ఇంగాట్ సోలార్ వేఫర్స్ ఉత్పత్తి కూడా మొదలవుతుంది. అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా తయారై అభివృద్ధికి కేంద్రం అవుతుంది. ఇక బులెట్ ట్రైన్ ప్రాజెక్టుతో రాష్ట్రంలోని వివిధ రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. వచ్చే నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టులు సాకారమయ్యేలా చూడాలని కోరుతున్నాను. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చాయి. ఒప్పందాలకు, పెట్టుబడులకే కాదు... ప్రాజెక్టుల గ్రౌండింగ్ లో కూడా ఏపీ నెంబర్ 1గా ఉంది. పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఇప్పటికే ఒప్పందం చేసుకున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, అనిత, గుమ్మిడి సంధ్యారాణి, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ



(మొదటి పేజీ తరువాయి)

ఏపీని లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు అవసరమైన రైలు కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయాన్ని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం రైల్వే మంత్రితో కలిసి దక్షిణ మధ్య, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కొత్త రైల్వే జోన్ కార్యకలాపాలు, ఏపీలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి, రైల్వే మంత్రితో కలిసి చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధి, కార్యకలాపాలు సహా, ఏపీ లోని రైల్వే ప్రాజెక్టుల పై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2026 జూన్ 1 తేదీ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించేలా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం శుభ పరిణామమన్నారు. నూతనంగా ఏర్పాటు అవుతున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో మరికొన్ని రైల్వే సెక్షన్లు విలీనం చేస్తూ కొన్ని పాలనా పరమైన మార్పులు చేయాలని సీఎం కోరారు. ఏపీ రాష్ట్ర పరిధిలోకి వచ్చే అరకు – కొత్తవలస సెక్షన్, కర్నూలు – డోన్ లను కొత్త జోన్ లో కలపడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. రైల్ రూట్ డెన్సిటీ లేని కారణంగా ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా నిర్దేశించుకున్న లక్ష్యాలకు ఇబ్బంది కలుగుతున్నట్టు వివరించారు. రాయలసీమలోని వివిధ ప్రాంతాలను అనుసంధానిస్తూ నూతన రైల్వే మార్గాలను వేయాలని కోరారు. రాష్ట్రంలోని ప్రస్తుతం ఉన్న పోర్టులు సహా కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులకు కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేశారు. చత్తీస్ ఘడ్, ఒడిశా, తెలంగాణా, మహారాష్ట్రలోని నాగ్ పూర్, మధ్య ప్రదేశ్ లోని ఇటార్సీ, కర్ణాటకలోని బళ్లారి, బెంగుళూరు తదితర ప్రాంతాల నుంచి ఈ పోర్టులకు కార్గో రవాణా చేసేలా హింటర్ ల్యాండ్ ను రైల్వే ద్వారా అనుసంధానించాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను సీఎం చంద్రబాబు కోరారు.

**ఓడరేవుల అనుసంధానం: రైల్వే మంత్రి :** ఏపీలోని పోర్టులను అనుసంధానించే అంశానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల్లో జరుగుతున్న పనులు, ప్రతిపాదిత నూతన మార్గాలు, పనుల గురించి ముఖ్యమంత్రికి ఆయన స్వయంగా వివరించారు. ఈ సమీక్షకు మంత్రి డీబీవీ స్వామి, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణ బాబు, విష్ణు కుమార్ రాజు, రైల్వే శాఖ ఉన్నతాధికారులు, ఏపీ రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు.

# ఆక్వా రైతులకు 'కూటమి' భరోసా




(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో రైతులు డీజిల్ జనరేటర్లపై ఆధారపడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 2 గంటల విద్యుత్ కోత ఉన్నట్లు అంచనా వేస్తూ, ఒక హెక్టారుకు రోజుకు సుమారు 5 లీటర్ల డీజిల్ అవసరం అవుతోందని వివరించారు. వారానికి ఒక హెక్టారుకు 40 లీటర్ల డీజిల్ అవసరం కాగా, మొత్తం 1.2 లక్షల హెక్టార్లకు వారానికి సుమారు 5000 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉంటుందని తెలిపారు.

**డీజిల్ సరఫరా పర్యవేక్షణలో కట్టుదిట్టమైన చర్యలు :** ఆక్వాకల్చర్ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా డీజిల్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాల వారీగా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ప్రత్యేకంగా పరిస్థితిని సమీక్షిస్తూ, డీజిల్ అందుబాటును పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారుల సహకారంతో ప్రతి ప్రాంతంలో సమన్వయం కొనసాగుతోందని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడి, అవసరమైన మద్దతు అందిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# విద్యతోనే కురుబల అభివృద్ధి



(మొదటి పేజీ తరువాయి)

తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కురుబ సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యులు, ఆ సామాజిక వర్గీయులతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. కురుబ యువత కేవలం తమ కులవృత్తికే పరిమితం కాకుండా, ఆధునిక విద్యను అందిపుచ్చుకుని అన్ని రంగాలలో రాణించాలన్నారు. కురుబలు రాజకీయంగా ఎదగాలంటే అది కేవలం విద్య, ఐక్యతతోనే సాధ్యమవుతుందన్నారు. కురుబల తమ బిడ్డల విద్యకు ప్రాధాన్యమివ్వాలన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటిన కురుబ సామాజిక విద్యార్థులను ప్రోత్సాహించాలి, సత్కరించాలని సూచించారు. విద్యతోనే అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండగలన్నారు. కురుబ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సాయం, ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి బీసీ కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా కురుబ యువతకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో వ్యాపారులుగా అవకాశమిస్తామన్నారు. ఖాదీ గ్రామీణాభివృద్ధి బోర్డు ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసి, కురుబలతో గొర్రెలు, గేదెలు, కోళ్ల పెంపకం, పేపర్ ప్లేట్లు తయారీ వంటి యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుబలకు ప్రాధాన్యమిచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. త్వరలోనే గుడికట్ల పూజారులకు గౌరవ వేతనం అందించేలా చర్యలు తీసుంటామన్నారు. అనంతరం మంత్రి సవిను కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుబ సంక్షేమ సంఘం చైర్మన్ మల్లికార్జున, ఇతర ప్రతినిధులు, వివిధ జిల్లాలకు చెందిన ఆ సామాజిక వర్గీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐ విప్లవానికి వైజాగ్ పునాది



(మొదటి పేజీ తరువాయి)

ఇది సాధారణ వృద్ధి కాదు, భారీస్థాయి అభివృద్ధి. మొదటిసారి వైజాగ్ లో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటుకానున్నాయి. కనెక్టివిటీ విషయంలో మనం ఇతర రాష్ట్రాలతో పోటీ పడతాం. ఒకప్పుడు పోర్టులు ఈ నగరాన్ని ప్రపంచంతో కలిపినట్లే, ఈ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు డిజిటల్‌గా ప్రపంచంతో అనుసంధానం చేస్తాయి.

**అద్భుతమైన ప్రయాణానికి ఇది ఆరంభం :** ప్రపంచవ్యాప్తంగా వర్జీనియా నుంచి డబ్లిన్ వరకు డేటా సెంటర్ల ప్రభావాన్ని మనం చూశాం. కాబట్టి ఈ పెట్టుబడిని కేవలం 15 బిలియన్ డాలర్లుగా చూడకండి. ఇది ఒక బలమైన ఎకోసిస్టమ్‌కు పెట్టుబడి. ఒక అద్భుతమైన ప్రయాణానికి ఆరంభం. ఈ పెట్టుబడి వల్ల విశాఖపట్నంలో సుమారు 2 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వస్తాయి. నూతన పరిశ్రమలు కూడా ఈ ఎకోసిస్టమ్ చుట్టూ అభివృద్ధి చెందుతాయి. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు.. ఇది ఆర్థిక అభివృద్ధికి ఒక మల్టిప్లయర్. డేటా, సంఖ్యలకంటే ఎక్కువగా వైజాగ్‌కు ఉన్న మరో బలం.. ఇక్కడి శక్తి, ప్రతిభ, ఆత్మవిశ్వాసం. 2014లో అతిపెద్ద తుఫాను విశాఖను తాకింది. చెట్లు అన్నీ నేలకూలిపోయాయి. కానీ 48 గంటల్లోనే ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని నవ్వుతూ ఆహ్వానించారు. ఇది ఈ నగర ప్రజల స్థైర్యానికి నిదర్శనం. దీపావళి సమయంలో అగ్నిప్రమాదాల నివారణకు టపాసులు కాల్చవద్దని చంద్రబాబు గారు పిలుపునిస్తే ఒక్కరు కూడా వాటి జోలికి వెళ్లలేదు. అదే వైజాగ్ స్ఫూర్తి, బాధ్యత. ఇది యువత ఆశయాలు కలిగిన నగరం. ఇక్కడ సృజనాత్మకత సహజం. జీవితం, పని సమతుల్యంగా ఉన్న నగరం ఇది. ఇవన్నీ వైజాగ్ ను ప్రత్యేకంగా నిలుపుతున్నాయి.

**2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖను తీర్చిదిద్దుతాం :** 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థికవ్యవస్థగా విశాఖ ఎకనమిక్ రీజియన్ ను తీర్చిదిద్దాలనేది ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ సంస్థతో గ్రీన్ స్టీల్ సిటీకి శంకుస్థాపన చేశాం. అదేవిధంగా ఏఐ, డేటా, ఫార్మా, మెడికల్ డివైసెస్ రంగాల్లో భారీ అభివృద్ధి జరుగుతోంది. ఈ ప్రాంతం కృత్రిమ మేధ(ఏఐ), క్లీన్ ఎనర్జీ, మెడికల్ తయారీ, అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్‌కు కేంద్రంగా మారబోతోంది. హైదరాబాద్ అభివృద్ధిని మనం అందరం చూశాం. ఒకప్పుడు సైబర్ టవర్స్ నిర్మాణానికి చంద్రబాబు గారు సంకల్పించినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని విమర్శించారు. కానీ స్పష్టమైన విజన్, పట్టుదలతో అది సాధ్యమైంది. హైదరాబాద్‌లో 30 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని.. విశాఖలో వచ్చే 10 పదేళ్లలోనే సాధించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. మా విధానం సింపుల్ గా ఉన్నా శక్తివంతమైంది. విస్తృతి, సమగ్రత, స్వయం సమృద్ధి. పెట్టుబడులు ఆకర్షించడం మాత్రమే కాదు.. మొత్తం పరిశ్రమలను స్థాపించడం మా లక్ష్యం. గూగుల్ మాపై నమ్మకం ఉంచి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడం గొప్ప విషయం. ఇది ఇప్పుడు మీ ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. మన అందరి ప్రాజెక్ట్. మేం ఎంవోయూలపై కాకుండా షేక్ హ్యాండ్ లపై నమ్మకం ఉంచుతాం. ఒకసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25శాతం ఏపీకి వచ్చాయి.

**20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం :** ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రం. మేం చాలా కసితో ఉన్నాం. మమ్మల్ని ఒక స్టార్టప్‌లా చూడండి. చరిత్రలో నాలుగుసార్లు రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవాల్సి వచ్చింది. మొదట మద్రాస్ లో భాగంగా ఉన్నాం. తర్వాత కర్నూలు రాజధానిగా ఉన్నాం. కొన్నేళ్ల తర్వాత తెలంగాణ, ఏపీ విడిపోయాయి. అందరం కలిసి ఆనాడు హైదరాబాద్ ను అభివృద్ధి చేసుకున్నాం. తర్వాత విడిపోయాం. మాకు ఉన్న కసి, సంకల్ప బలం మమ్మల్ని ముందుకు తీసుకెళ్తోంది. అందరితో కలిసి మేం చరిత్ర సృష్టించానుకుంటున్నాం. మా కేబినెట్ లో 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. శాసనసభ్యుల్లో సగం మంది మొదటిసారిగా ఎన్నికైన వారు. మేం అందరం ఉత్సాహంతో, కసితో పనిచేస్తున్నాం. పెట్టుబడిదారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం. ఏపీ, వైజాగ్ లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్, గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే తో పాటు 49 కంపెనీల ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో నిఘా నేత్రం

(మొదటి పేజీ తరువాయి)

విశ్వవిద్యాలయంలో కొత్తగా ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా కళాశాలల్లో జరిగే పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ, ఇతర అంశాలపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ సాయి సుధీర్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీకాంత్ లతో సమీక్ష జరిపారు.

ఈ నెల 2 నుంచి దశల వారీగా ప్రారంభమైన యూజీ మెడికల్, పీజీ మెడికల్, ఆయుష్, డెంటల్ వార్షిక పరీక్షల సందర్భంగా మాల్ప్రాక్టీసుకు పాల్పడుతూ 14 మంది అబ్బాయిలు, ఆరుగురు అమ్మాయిలు దొరికినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ "వైద్య విద్య అత్యంత ముఖ్యమైంది. పరీక్షలు పారదర్శకంగా జరిగితేనే మెరిట్ విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. ఇందులో రాజీపడొద్దు" అని అధికారులకు స్పష్టంచేశారు.

**540 కెమెరాలతో అనుసంధానం! :** రాష్ట్రంలో 28 మెడికల్, తొమ్మిది డెంటల్, ఏడు ఆయుష్ కళాశాలల్లో అమర్చిన 540 కెమెరాలతో విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూము కనెక్ట్ అయి ఉంది. కెమెరాల ద్వారా ఇక్కడున్న సిబ్బంది నిశితంగా విద్యార్థుల కదలికలు గమనిస్తున్నారు. దృశ్యాల ద్వారా మాల్ ప్రాక్టీసుకు పాల్పడుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే అక్కడున్న విశ్వవిద్యాలయం తరపున పనిచేస్తున్న అబ్జర్వర్ లకు సమాచారాన్ని పంపుతున్నారు. అబ్జర్వర్ వెంటనే సదరు గదిల్లోనికి వెళ్లి చెప్పిన ఆనవాళ్ల ద్వారా విద్యార్థులను తనిఖీ చేస్తున్నారు. మంగళవారం నాడు పరీక్షలు రాసిన విద్యార్థుల్లో ముగ్గురు పట్టుబడ్డారు. వీరిలో ఇద్దరు హోమియో, ఒకరు ఆయుర్వేద విద్యార్థి మాల్ ప్రాక్టీసుకు పాల్పడ్డారని, ఈ విధంగా మంగళవారం వరకు 20 మంది విద్యార్థులు పట్టుబడగా, వీరిలో 16 మంది చీటీలు, ఇద్దరు స్మార్ట్ వాచీలు, ఇద్దరు సెల్ ఫోన్లు వాడుతూ దొరికారని సీఓఈ శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థుల మాల్ ప్రాక్టీసు కేసులను ప్రత్యేక కమిటీ పరిశీలిస్తుంది. సదరు కేసులు సీరియస్నెస్ అనుసరించి గరిష్ఠంగా రెండేళ్ల వరకు విద్యార్థులను పరీక్షలు రానీయకుండా డీబార్ చేసే అవకాశం ఉంది' అని రిజిస్ట్రార్ సాయిసుధీర్ తెలిపారు.

**ఇన్విజిలేటర్లూ దొరికారు! :** పరీక్షల నిర్వహణలో నేరుగా పాల్గొనేవారు ఎవరూ కూడా సెల్ ఫోన్ లను పరీక్షలు జరిగే సమయాల్లో వాడకూడదు. అయినా సరే.. పలువురు ఇన్విజిలేటర్లు నిబంధనలు అతిక్రమించారు. రెండు ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఒక్కొక్క ఇన్విజిలేటర్ విద్యార్థుల ముందు సెల్ ఫోన్ చూస్తూ ఉండడం కమాండ్ కంట్రోల్ రూము నుంచి గమనించారు. ఇక్కడి నుంచి వెళ్లిన సమాచారం ప్రకారం చీఫ్ సూపరింటెండెంట్లు సదరు ఇన్విజిలేటర్లను తనిఖీచేసి, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని మూడేళ్లపాటు పరీక్షల విధులకు దూరంగా ఉంచుతామని వర్సిటీ ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ వెల్లడించారు. ప్రస్తుత పరీక్షల ద్వారా వచ్చే అనుభవాలు పరిగణనలోనికి తీసుకుని పరీక్షల నిర్వహణలో ఇంకా పారదర్శకత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ అధికారులను వెల్లడించారు.

# ఉత్తరాంధ్రకు సాగు జలకళ

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆయన మంగళవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.


కీలకమైన 11 ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 2.69 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 2.49 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమౌతుందని ఆయన చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువుప్రాంతాలకు ప్రయోజనం కల్గించే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు వివరించారు. వంశధార ట్రిబ్యునల్ 2021 తీర్పును గెజిట్ లో చేర్చుతూ నోటిఫికేషన్ ఇవ్వడంలో చంద్రబాబు కృషి ఫలించిందన్నారు. పలుమార్లు ఢిల్లీ వెళ్ళి కేంద్రజలశక్తి శాఖ మంత్రిని కలసి ఒడిశాతో ఉన్న వివాదంపై, ప్రాజెక్టు అవశ్యకతను వివరించడంతో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడంతో శ్రీకాకుళం జిల్లాలో నేరడి బ్యారేజ్ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని నిమ్మల సంతోషం వ్యక్తం చేశారు. గత 5ఏళ్ళ వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర లో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని విమర్శించారు. చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులను, అదేవిధంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఎంతో కీలకమైన పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను సైతం జగన్ నిలిపేసి ఈప్రాంతానికి తీవ్ర ద్రోహం చేశాడని దుయ్యబట్టారు. ఈసమీక్షలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఉత్తరాంధ్ర సిఈ, ఎస్ఈ లు, ఈఈ లు, ఇతర అధికారులు, మరియు ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మిషన్ సూర్యఘర్



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో వంద రోజుల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందించే 6 లక్షల పీఎం సూర్యఘర్ కనెక్షన్లను పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం నాడు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, నెడ్ క్యాప్ వీసీఎండీ కమలాకర్ బాబు, పీఎం సూర్యఘర్ కాంట్రాక్టర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన గడువు లోపు పీఎం సూర్యఘర్ పనులను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రానున్న మూడు నెలల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందించే సూర్యఘర్ కనెక్షన్లను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి డిస్కం పరిధిలో రోజుకు కనీసం 2 వేల సూర్యఘర్ కనెక్షన్లు పూర్తి చేసే విధంగా అధికారులు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో పీఎం సూర్యఘర్ పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా గుత్తేదారులు పనుల్లో అలసత్వం ప్రదర్శించకుండా, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు.

# డీజిల్ కొరతపై పుకార్లు నమ్మొద్దు



(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పటికీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటోందన్నారు. పానిక్ పర్చేస్‌ల వల్ల కొంత ఒత్తిడి ఏర్పడిందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఆయిల్ కంపెనీలతో సమన్వయం చేస్తూ సరఫరా మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ డీజిల్, పెట్రోల్ పై పరిస్థితిని సమీక్షిస్తున్నారని, రైతులు, ఆక్వా రంగానికి ఎటువంటి డీజిల్ కొరత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. స్టాక్ అవుట్ పెట్రోల్ బంకుల సంఖ్య తగ్గుతూ, పరిస్థితి త్వరలో సాధారణమవుతుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి ప్రాధాన్యత రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ధాన్యం చెల్లింపులు 24 నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వెల్లడించారు.

మొక్కజొన్న రైతుల సమస్యను కేంద్రానికి తెలియజేసినట్టు, స్పందన వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధరల స్థిరీకరణ నిధి కింద రూ. 800 కోట్లు ఖర్చు చేసి రైతులకు అండగా నిలిచినట్లు తెలిపారు. పొగాకు, కోకో, మామిడి వంటి పంటలకు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా మద్దతు ధర అందిస్తున్నామని వివరించారు.

**నీటిపారుదల వ్యవస్థ అభివృద్ధి :** డ్రైనేజీ, ఇరిగేషన్ వ్యవస్థలను మెరుగుపరచడానికి నాడవీ నిధులు కేటాయించి టెండర్ల ద్వారా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

పెట్రోల్ బంకుల్లో కొరత ఉందన్న వార్తలను ఖండిస్తూ, ఎక్కడా నిల్వల కొరత లేదని స్పష్టం చేశారు. ధరలు అంతర్జాతీయ మార్కెట్ మరియు కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆధారపడి ఉంటాయని తెలిపారు.

**విలేకరి ఘటనపై ఖండన :** చిత్తూరు జిల్లా వి.కోటలో ఎబిఎన్ ఆంధ్రజ్యోతి విలేకరిపై జరిగిన దాడిని మంత్రి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, వారిపై దాడులు చేయడం అనాగరికమని పేర్కొంటూ బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు.

**ప్రజలకు విజ్ఞప్తి:** పెట్రోల్, డీజిల్ విషయాల్లో పుకార్లను నమ్మకుండా, పానిక్ పర్చేస్‌లు చేయవద్దని మంత్రి కొలుసు పార్థ సారథి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ సరఫరాను నిరంతరం కొనసాగించే చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

# వైజాగ్ ఇక గ్లోబల్ ఏఐ హబ్

- గత విధ్వంస పాలనలో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి
- గూగుల్ ని అడ్డుకునేందుకు వైసీపీ ఎంపీతో కేసులు వేయించారు
- మాది గూగుల్... వారిది గొడ్డలి... బోత్ ఆర్ నాట్ సేమ్
- గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్



**విశాఖపట్నం(జర్నలిస్ట్ ఫైల్) :** విశాఖపట్నం అంటే మనకి స్టీల్ ప్లాంట్ గుర్తొస్తుంది, బీచ్ గుర్తొస్తుంది, కానీ ఇక నుండి విశాఖపట్నం అంటే ఏఐ డేటా హబ్... గ్లోబల్ ఐటీ హబ్ గా పిలవబడుతుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ సమీపాన తర్లువాడ వద్ద ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గూగుల్ ఏఐ హబ్ తో విశాఖ ముఖచిత్రం మారబోతోంది. ఇది ఒక భూమిపూజ కాదు... భవిష్యత్తుకి పునాది, ఇది ప్రాజెక్ట్ కాదు ఒక జనరేషన్‌ని మార్చే మూవ్‌మెంట్. ఆంధ్రప్రదేశ్ రైజింగ్ – ఇండియా లీడింగ్ అంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ భారతదేశ డిజిటల్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విప్లవాన్ని అసాధారణ వేగం, స్పష్టతతో నడిపిన డైనమిక్ లీడర్ అని కొనియాడారు. ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా పట్టాలెక్కించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గూగుల్, అదానీ గ్రూప్, భారతి ఎయిర్‌టెల్ సంస్థ లీడర్లు, భారత ప్రభుత్వ అధికారులు, ప్రతిష్ఠాత్మక ఇండస్ట్రీ పార్టనర్లు, విశాఖ యువత, ఉత్తరాంధ్ర ప్రజలకు, గూగుల్ కోసం భూములు ఇచ్చిన రైతులకు మంత్రి అభినందనలు తెలిపారు.

**ఈరోజు సరికొత్త చరిత్రకు పునాది :** 28 ఏప్రిల్ 2026... సరికొత్త చరిత్రకు పునాది. ఈ తేదీ రాసి పెట్టుకోండి. విశాఖపట్నం పేరు ఇకపై ప్రపంచం మొత్తం వినిపిస్తుంది. ఇప్పటి వరకు ఒక లెక్క... ఇక నుండి ఒక లెక్క. ఇప్పటి వం- కు విశాఖ స్టీల్ సిటీ... ఇక నుండి విశాఖ ఏఐ డేటా హబ్. ఇప్పటి వరకు గూగుల్‌లో విశాఖపట్నం గురించి సెర్చ్ చేశారు. ఇక నుండి గ్లోబల్ ఐటీ మ్యాప్‌లో విశాఖపట్నం ఉంటుంది. వైజాగ్ లో 'జి' అంటే గూగుల్ అని గట్టిగా చెప్పాలి, వైజాగ్‌లో సౌండ్ చేస్తే దేశం మొత్తం వినిపించాలి. గూగుల్ రాకుండా అడ్డుకోవడానికి కేసులు వేసిన బ్యాచ్‌కి వినిపించాలి.

**ఐదేళ్లపాటు రాష్ట్రంలో విధ్వంస పాలన :** రాష్ట్రంలో 5ఏళ్లపాటు విధ్వంస పాలన జరిగింది. ఒక్క కంపెనీ రాలేదు. ఉన్న కంపెనీలను తరిమేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టి పెరిగిన కంపెనీలు కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. 2024లో ఒక ప్రభంజనం వచ్చింది. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర... స్టేట్ మొత్తం క్లీన్ స్వీప్. 94% స్ట్రైక్ రేట్‌తో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ప్రమాణ స్వీకారం చేసిన మొదటిరోజు నుండే పెట్టుబడుల కోసం పరిగెత్తాం. అన్ని దేశాలు తిరిగి ఆంధ్రప్రదేశ్‌ని ప్రమోట్ చేశాం.

**సీబీఎన్ బ్రాండ్ తోనే ఇన్వెస్టర్ల రాక :** అప్పుడు ఇన్వెస్టర్లు అడిగిన మాట మేము ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు రావాలి అని. ఆంధ్రప్రదేశ్‌కి ఉన్న మూడు యూనిక్ పాయింట్ల గురించి వాళ్లకు చెప్పాను. మొదటిది బ్రాండ్ సీబీఎన్. ప్రపంచంలో ఏ కంపెనీ వద్దకు వెళ్లినా మన బ్రాండ్ సీబీఎన్ పేరు చెప్పగానే డోర్స్ ఓపెన్ అవుతాయి. సైబరాబాద్ కట్టిన హిస్టరీ మన బ్రాండ్‌కి ఉంది. రెండవది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుండి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి గేర్ మార్చాం. మూడవది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్.

**ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ :** చాలా రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్నాయి. కానీ ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఆ బుల్లెట్ ట్రైన్ పేరు నమో. అంటే నాయుడు – మోడీ. అందుకే మనకి గూగుల్ వచ్చింది. దేశానికి 100 రూపాయల పెట్టుబడి వస్తే ఒక్క ఏపీకి 25 రూపాయల పెట్టుబడి వచ్చింది. అదీ సీబీఎన్ బ్రాండ్ సత్తా.

**అధికారంలోకి వచ్చిన రెండోనెల నుంచే గూగుల్ కోసం వేట :** ఆంధ్రప్రదేశ్‌కి వచ్చిన ప్రతి కంపెనీ వెనుక ఒక కథ ఉంది. తీసుకొచ్చిన ప్రతి కంపెనీ వెనుక కష్టం ఉంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టు వచ్చింది. గూగుల్ స్టోరీ సెప్టెంబర్ 2024లో ప్రారంభమైంది. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే గూగుల్ ప్రతినిధులతో ఇదే విశాఖపట్నంలో మొదటి మీటింగ్ జరిగింది. ఆరోజు జరిగిన మీటింగ్ ఫలితం ఈ రోజు ఒక డేటా సిటీ. ఆ రోజు వాళ్లు ఒక క్లియర్ విజన్‌తో వచ్చారు. మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. ఆరోజు వాళ్లు అడిగిన మూడు అంశాలను మనం ఒక మిషన్ మోడ్‌లో తీసుకున్నాం. 13 నెలలు పరుగులు పెట్టాం. వాట్సాప్ గ్రూప్ పెట్టుకొని ప్రతి రోజు ఫాలో అప్ చేశాం.

**సీఎం నేరుగా పర్యవేక్షించారు :** విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సహకరించారు. ముఖ్యమంత్రి నేరుగా మానిటర్ చేశారు. పాలసీలో మార్పులు కావాలంటే కేంద్రాన్ని ఒప్పించి చేయించారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇందుకు సహకరించారు. 13 నెలల కష్టం తరువాత అక్టోబర్ 2025న ఢిల్లీలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాం. సీఎం 12నెలల టార్గెట్ ఇస్తే 13నెలల్లో పూర్తి చేశాం. ఆయనను సంతృప్తి పరచాలంటే మేము ఇంకా స్పీడ్ పెంచాలి. ఆయన 25 ఏళు కుర్రాడిలా పరిగెడతారు. మేము అయన వెనుక పరిగెత్తడానికి ప్రయత్నిస్తున్నాం.

**గూగుల్ డేటా సెంటర్ కాదు... ఏఐ మెగా హబ్ :** విశాఖలో గూగుల్ 1.35 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతుంది. గూగుల్ ఏర్పాటు చేసేది కేవలం డేటా సెంటర్ కాదు, ఇది ఏఐ మెగా హబ్. 1 గిగావాట్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతున్నారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఈ డేటా సెంటర్ రాబోతుంది. 2028కి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ కంపెనీ నిర్మాణంలో ఉన్నప్పుడే 25 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. కంపెనీ ఏర్పాటు పూర్తయ్యాక, గూగుల్ హబ్‌తో పాటు ఇతర అనుబంధ కంపెనీలతో కలిపి డైరెక్ట్ & ఇన్‌డైరెక్ట్ గా 2లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, ఎలక్ట్రికల్ & మెకానికల్ సిస్టమ్స్ ఇలా అనేక రంగాల్లో హై క్వాలిటీ జాబ్స్ వస్తాయి.

**ట్రిలియన్ డాలర్ ఎకనమిక్ రీజియన్ గా విశాఖ :** గూగుల్ మెగా డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్‌కి ఒక గ్రోత్ ఇంజిన్ కాబోతుంది. విశాఖ రీజియన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా రూపుదిద్దుకోనుంది. డిసెంబర్ 2025న నేను గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ గారిని కలిశాను. ఆయన ఆరోజు అన్న మాటలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూషన్ స్పీడ్, పాలసీ క్లారిటీ, కమిట్‌మెంట్ గురించి చాలా గొప్పగా మాట్లాడారు. ఆయన మాటలు విన్నతర్వాత నాకు మరింత బలం వచ్చింది. ఇతర రాష్ట్రాలతో కాదు ఇతర దేశాలతో పోటీ పడే స్థాయి మనకు ఉంది.

**మా విజన్ అభివృద్ధి వికేంద్రీకరణ :** ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉంది. విశాఖపట్నం ఎకనామిక్ జోన్, అమరావతి ఎకనామిక్ జోన్, తిరుపతి ఎకనామిక్ జోన్ మా విజన్. క్లస్టర్ బేస్డ్ డెవలప్‌మెంట్ చేస్తున్నాం. రాయలసీమ – ఎలక్ట్రానిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఆటోమొబైల్, కోస్తా – సీబీజీ ప్లాంట్స్, ఆక్వా, క్వాంటం. ఉత్తరాంధ్ర – ఫార్మా, ఐటీ, డేటా సెంటర్స్. అన్ని ప్రాంతాల అభివృద్ధి మా బాధ్యత. 20లక్షల ఉద్యోగాలు కల్పించడం మా సింగిల్ పాయింట్ ఏజెండా.

**మనది గూగుల్... వారిది గొడ్డలి :** లాస్ట్ పంచ్ మనదైతే వచ్చే కిక్ వేరు అని పవనన్న డైలాగ్ ఉంది. మనది గూగుల్... వాళ్లది గొడ్డలి. గూగుల్ వస్తే ఎవరైనా ఆహ్వానించాలి. కానీ గొడ్డలి పార్టీ ఏమి చేసింది. రాయలసీమలో ఉన్న వైసీపీ ఎంపీ గూగుల్ వద్దని పిల్ వేస్తారు. వాళ్లకి తీసుకురావడం చేత కాదు... వేరేవాళ్లు తెస్తే ఏడుపులు. ఈరోజు భూమి పూజ అయ్యింది. రేపు సీసీడీ పేషెంట్ వచ్చి నేనే గూగుల్ తెచ్చాను అంటారు. గూగుల్ సెర్చ్‌లో గూగుల్ ఎవరు తెచ్చారని అడిగితే నారా చంద్రబాబునాయుడు అని వస్తుంది. నేను చెప్పేది ఒక్కటే.. మాది గూగుల్... మీది గొడ్డలి. బోత్ ఆర్ నాట్ సేమ్.

**గూగుల్ కి ధన్యవాదాలు :** భారత్, ఆంధ్రప్రదేశ్ పై నమ్మకంతో వచ్చిన గూగుల్ సంస్థకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఎనేబుల్ చేయడంలో కీలకపాత్ర వహించిన అదానీ గ్రూప్‌కి, భారతీ ఎయిర్‌టెల్‌కి అభినందనలు, మా గ్రోత్ స్టోరీలో స్ట్రాంగ్ పార్ట్‌నర్‌గా ఉన్నందుకు విశాఖపట్నం ప్రజలకు కృతజ్ఞతలు. మీ సపోర్ట్, బిలీఫ్, స్పిరిట్ లేకుండా ఇది సాధ్యం కాదు, ఈ ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చిన రైతులకు నమస్సుమాంజలి. మీ త్యాగం, నమ్మకం ఈ చారిత్రాత్మక ట్రాన్స్‌ఫర్మేషన్‌కి నిజమైన ఫౌండేషన్ అని మంత్రి లోకేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర కేంద్ర మంత్రులు భూపతిరాజు శ్రీనివాస వర్మ, కే. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, గూగుల్ క్లౌడ్, గూగుల్ గ్లోబల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే, భారతి ఎంటర్ ప్రైజెస్ వైస్ ఛైర్మన్ రాకేష్ మిట్టల్, అదానీ గ్రూప్ ఛైర్మన్ జీత్ అదానీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, గూగుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, కంట్రీ మేనేజర్ ప్రీతి లొబానా, అదానీ గ్రూప్ డైరెక్టర్ కరణ్ అదానీ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## 80 మంది ఉపాధ్యాయులకు దక్కిన సివి రామన్ ప్రతిభా పురస్కారాలు



- పురస్కారాలను అందజేసిన మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ లోని 28 జిల్లాలలో ప్రైవేట్ పాఠశాలలో లక్ష 30 వేల మంది ఉపాధ్యాయులు విద్యను అందిస్తున్నారని వారిలో అత్యున్నత ప్రతిభ కనపరిచిన 80 మంది ఉపాధ్యాయులకు సివి రామన్ ప్రతిభా పురస్కారాలను శాసనమండలి మాజీ సభ్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రధానం చేశారు. మంగళవారం గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్, ప్రొఫెసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సి.వి.రామన్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి అసోసియేషన్ కన్వీనర్ ఎం. సూర్యారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె.యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ లో 50 శాతం పైగా విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలోనే విద్య అందుతుందని, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందించాలని కోరారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని వారికోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్ష 30 వేలకు పైగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని వీరిలో అత్యధికులకి కనీస వేతనం కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో రాష్ట్ర సదస్సును ఏర్పాటు చేసి 28 జిల్లాల నుండి ప్రైవేట్ ఉపాధ్యాయుల ప్రతినిధులను ఆహ్వానించి రాష్ట్ర కమిటీని రూపొందిస్తామని ప్రకటించారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ 1990 దశాబ్దంలో జరిగిన సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులందరూ సంఘటితమై ప్రైవేట్ యాజమాన్యులతో, రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. బోధన నైపుణ్యాలను మరింత పెంచుకుని అత్యుత్తమ విద్యను బాల బాలికలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వి. నాగేశ్వరరావు, స్టూడెంట్స్ యూనియన్ ఫర్ నేషన్ యశ్వంత్, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. లక్ష్మణరావు, ప్రైవేట్ ఉపాధ్యాయ ఉద్యమ నేతలు డా॥.నాగయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీవాణి, శ్రీనివాస్, ముజీఫర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సివి రామన్ ప్రతిభా పురస్కారాలు అందుకున్న 80 మంది ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు కె.ఎస్. లక్ష్మణరావు, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తదితరులు శాలువాలు కప్పి మెమోటోలు అందించి ఘనంగా సత్కరించారు.

## పెట్రోల్ డీజిల్ కంపెనీలతో మంత్రి మనోహర్ కుమ్మకయ్యారు



- మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే డీజిల్ కొరత ఏర్పడడం వెనుక ఆంతర్యం, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కె తెలియాలని,ఇందులో ఏదో కుంబకోణం దాగుందని, పెట్రోల్, డీజిల్ కంపెనీ డీలర్లతొ, మంత్రి మనోహర్ ముడుపుల కోసం కుమ్మక్కయ్యారని, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆరోపించారు. స్థానిక గంగానమ్మపేటలోని వైయస్సార్ సిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మాట్లాడుతు డీజిల్ కొరత అంశం రాష్ట్రంలోనే ఎందుకు ఏర్పడిందని, డీజిల్ అవసరం ఉన్న వారు, పెంట్రోల్ బంకుల వద్ద, గత రెండురోజులుగా, క్యు కడితె, మంత్రి మనోహర్ మాత్రం, సోషల్ మీడియా పై, ఆరోపణ చేస్తారని, వాస్తవంగా, మన ఇరుగు, పొరుగు రాష్ట్రాలలో లేని, డీజిల్ కొరత వెనుక, అసలైన కారణం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, డీలర్లతొ కుమ్మక్కయ్యారని ఆరోపించారు. పలు రాష్ట్రాలలో, ఈనెల 29తొ, ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని అన్నారు. త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉన్నందున, ఎక్కువ రేట్లకు కంపెనీలు అమ్ముకునేందుకు ఈ కొరత సృష్టించారని, ఇందులో పౌరసరఫరాల శాఖ మంత్రి పాత్ర ఉందని ఆరోపించారు. అదేవిధంగా పౌరబరఫరాల శాఖ మంత్రి పనితీరు లోపభూయిష్టంగా ఉందని చెబుతు,రబీ పంటలకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల, రైతులు ఎకరాకు 30వేల వరకు నష్టపోయారని,కరీఫ్ వరికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, రబీ పంటలకు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల, రైతులు ఎకరాకు 30వేలు వరకు నష్టపోయాలని అన్నారు.అదేవిధంగా నియోజక వర్గంలో, అసాంఘీక కార్యకలాపాలు, అధికారు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్వేచ్ఛగా జరుగుతున్నాయని ఆరోపించారు. లోపభూయిష్టంగా ఉన్న విధానాలను సరిచేయమనే చెబుతున్నామని, మరొ విధానం లేదన్నారు. క్రికెట్ బెట్టింగులకు తెనాలి కేంద్రమైందని, ఎంతోమంది యువత ఆర్థికంగా నలిగిపోతున్నాలని ఆరోపించారు. ఈసమావేశంలొ, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత విజ్ఞాన శిబిరం ప్రారంభం



మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్) : మంగళగిరి ప్రధాన గ్రంధాలయంలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలలో భాగంగా పాఠశాల విద్యార్థుల కోసం ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు 40 రోజుల ఉచిత విజ్ఞాన శిబిరాన్ని మంగళవారం పౌర శాఖ సంచాలకులు ఆకేపాటి కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు జ్ఞానవృద్ధి, వ్యక్తిత్వ వికాసం, పఠనాభిరుచి పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కృష్ణమోహన్ పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరానికి ప్రముఖ అధ్యాపకులు ఎస్. ఆది లక్ష్మి, డీఎస్‌కే శర్మ, వివేకానంద , లక్ష్మి సువర్చల , సుబ్రహ్మణ్యం ఫ్యాకల్టీగా పాల్గొంటున్నారని, ఈ అరుదైన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పౌర గ్రంథాలయ అధికారి మల్లంపాటి సీతారామయ్య కోరారు. మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరిలో విద్యా అభివృద్ధికి పలు కార్యక్రమాలు అమలు అవుతుండటం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దు: మంత్రి కందుల దుర్గేష్

- మంత్రి దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఎస్పీలు జీవన, శివప్రియ





**రాజమహేంద్రవరం (జర్నలిస్ట్ ఫైల్)** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ని మంగళవారం సాయంత్రం రాజమహేంద్రవరం లోని వారి క్యాంపు కార్యాలయంలో నార్త్ జోన్, సౌత్ జోన్ డిఎస్పీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన నార్త్ జోన్ డిఎస్పీ సి. హెచ్. జీవన, సౌత్ జోన్ డిఎస్పీ ఏ. శివప్రియలు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధికారులకు మంత్రి దుర్గేష్ అభినందనలు తెలుపుతూ, విధి నిర్వహణలో పాటించాల్సిన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నగరంలో శాంతిభద్రతలను అదుపులో ఉంచాలని, అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ప్రజలకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని మంత్రి సూచించారు. ప్రజలతో మమేకమవుతూ, 'ఫ్రెండ్లీ పోలీసింగ్' విధానంలో బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో, సమర్థవంతంగా నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అధికారులు తమ పరిధిలోని భద్రతా అంశాలను మంత్రికి వివరించారు. చివరగా డిఎస్పీలకు మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## జలధార జల హారతిలో మారనున్న చెరువుల రూపు రేఖలు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** జలధార – జల హారతి కార్యక్రమం నీటి వసతుల రూపురేఖలను మార్చనుంది. జిల్లాలో 12 వందలకు పైగా ఉన్న చెరువులను గుర్తించి పనులను చేసి నీటి నిల్వను చేయుటకు చర్యలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామస్థాయి ప్రణాళికలు రూపొందించడం జరిగింది. దీర్ఘకాలంగా ఎటువంటి పనులకు నోచుకోక నీరు నిలువ కాకుండా నిరుపయోగంగా కనిపిస్తున్న చెరువులు కొద్ది రోజుల్లో జలాలతో తొణికిసలాడనుంది. ప్రతి చెరువును పూర్తిస్థామధ్యంలో నీటి నింపాలని పచ్చదనం పెంచాలని జిల్లా యంత్రాంగం యోచిస్తుంది. ఇందులో భాగంగా ఫిరంగిపురం మండలం హౌస్ గణేష్ గ్రామంలో మధ్య తరహా నీటిపారుదల చెరువుగా ఉన్న హౌస్ గణేష్ చెరువును గుర్తించడం జరిగింది. దీర్ఘకాలంగా ఎటువంటి ఆదరణకు నోచుకోని ఈ చెరువు దశ మారనుంది. కొండవీడు రిజర్వు అటవీ ప్రాంతం నుండి వరద నీరు వచ్చి ఈ చెరువులోకి చేరుతుంది. 3.80 చదరపు కిలోమీటర్ల మేరా క్యాచ్ మెంట్ ప్రాంతం ఈ చెరువుకు ఉంది. 1,140 మీటర్ల చెరువుగట్టు, రెండు వేల మూడు వందల నుండి రెండు వేల ఐదు వందల మీటర్ల మేర నీటిపారుదల కాలువ కలిగి ఉంది. 1,586 క్యూసెక్కుల వరద నీటిని గరిష్టంగా విడుదల చేసే సామర్థ్యం ఈ చెరువుకు ఉంది. 14.73 ఎం.సి.ఎఫ్.టి నీటి సామర్థ్యం కలిగిన హౌస్ గణేష్ చెరువు 109 ఎకరాల భూగర్భంతో 192 ఎకరాల రిజిస్టర్ ఆయాకట్టు కలిగి ఉంది. ఈ చెరువును పూర్తి స్థాయిలో నీటి సామర్థ్యాన్ని నిలుపుదల చేయుటకు మిగులు నీరు పారుదలకు అవసరమగు మరమ్మతులు చేయడం, తూర్పు దిశగా ఉన్న చెరువుగట్లను బలోపేతం చేయడం, శిథిలావస్థలో ఉన్న స్లూయిష్ పునరుద్ధరణ చేయడం, ఫీడర్ ఛానల్ ను పునరుద్ధరణ చేయడం, చెరువు పూడికలు తీయడం అవసరమని గుర్తించడం జరిగింది. ఇందుకు రూ.76 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయడం జరిగింది. జలధార – జల హారతి కార్యక్రమంలో భాగంగా ఈ పనులను మంజూరు చేయడం జరిగింది.

"జలధార – జలహారతి" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ ఏప్రిల్ 18న చెరువు పనులకు శ్రీకారం చుట్టారు. పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. ఫీడర్ ఛానల్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. చెరువులో గరిష్టంగా నీటి నిల్వలు నింపుటకు ఫీడర్ ఛానల్లా ముఖ్యత అందరికీ తెలిసిందే. క్యాచ్మెంట్ ఏరియా నుండి ఫీడర్ ఛానల్ ద్వారా చెరువులలో నీరు చేరడం జరుగుతుంది. ఫీడర్ ఛానల్ లలో ఎక్కడ ఆటంకం కలగకుండా నేరుగా నీటి ప్రవాహం ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టారు. మరమ్మతులు పూర్తి చేయడం వలన గరిష్ట నీటి నిల్వ జరిగే రిజిస్టర్ ఆయకట్టుకు సాగునీరు అందడమే కాకుండా, అదనపు ఆయకట్టుకు కూడా నీరు అందే అవకాశం పుష్కలంగా ఉంది. అధికారుల సైతం ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షణ చేస్తూ త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు చేపడుతున్నారు. జల ధార జల హారతి కార్యక్రమం జిల్లా రూపురేఖలు మారుటకు ఒక మంచి అవకాశంగా నిలుస్తుందటంలో సందేహం లేదు. జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి నీటి వసతిని గుర్తించి దాన్ని పూర్తి సామర్థ్యంతో నింపుటకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుటకు అన్ని చర్యలు చేపడతామని చెప్పారు.

## ఎమ్మెల్యే గళ్ళా మాధవిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పై సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దర్శనపు యాకోబు, లామ్ వర్ధన్ రావు, గాడిదపాటి కోటేశ్వరరావు, సాల్మన్ రాజు, మల్లవరపు రవి కిరణ్ లు మంగళవారం నగరంపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ.. ఇటీవల గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఒక ట్రాన్స్‌జెండర్ వ్యక్తిని తమ పి.ఏగా నియమించుకోవడం పట్ల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఫేస్‌బుక్ వేదికగా అభినందనలు తెలియజేస్తూ పోస్టు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

అయితే ఆ పోస్టుపై Kishore Ashish Nalla Ashish అనే పేరుతో ఉన్న ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా ఎమ్మెల్యే గళ్ళా మాధవిని అవమానించేలా, అసభ్య పదజాలంతో దూషిస్తూ కామెంట్లు చేయడం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ప్రజాప్రతినిధిని కించపరిచే విధంగా చేసిన ఈ వ్యాఖ్యలు వ్యక్తిగత అవమానానికి మాత్రమే కాకుండా, మహిళా సమాజాన్ని అవహేళన చేసే చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

ఇలాంటి అసభ్యకర పోస్టులు మరియు వ్యాఖ్యలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా సమాజంలో తప్పుడు సందేశాలు పంపుతూ, వర్గ విద్వేషాలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆ ఫేస్‌బుక్ అకౌంట్ వెనుక ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని వెంటనే గుర్తించి, ఐటీ చట్టాల ప్రకారం మరియు ఇతర సంబంధిత చట్టాల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ సెల్ నాయకులు కోరారు.

## వ్యక్తిగత మరుగుదొడ్ల ఏర్పాటుపై శిక్షణ

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** పంచాయతీ అభివృద్ధి అధికారులు సువర్ణ గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గ్రామాల్లో వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల కార్యాచరణ ఇతివృత్త అంశంపై శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు . మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి ఊహారాణి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం రవిశంకర్ ఆధ్వర్యంలో మంగళ బుధవారం రెండు రోజులు శిక్షణను మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు . సందర్భముగా ఎంపీడీవో టి ఊహారాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం చేయడం అనేది భారత ప్రభుత్వ స్వచ్ఛభారత్ మిషన్ లో ఒక కీలక భాగం అని అన్నారు . గ్రామీణ కుటుంబాలకు మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు . దీనిద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడం, తద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామ మండల అధికారి కె శ్రీనివాసరావు , ఎం సి ఓ , ఎస్ బి ఎం , జి ప్రసాద్ , పంచాయతీ అభివృద్ధి అధికారులు , స్వర్ణ గ్రామ అభివృద్ధి అధికారులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## “రైతు ముంగింట్లో శాస్త్రవేతలు “కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట, (జర్నలిస్ట్ ఫైల్) :**





అశ్వరావు పేట మండలం తిరుమలకుంట గ్రామంలో ఈ రోజు నిర్వహించిన “ రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు “ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడం తక్కువ యూరియా వాడి సాగు ఖర్చులు తగ్గించడం,సాగునీటి యాజమాన్యం, వ్యవసాయానికి అవసరం అయిన ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు కొనుగోలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలి అని రైతులకు సూచించారు. అంతరం అశ్వరావుపేటలోని ప్రాథమితి వ్యవసాయ సహకార పరపతి సంఘం వారు పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబో త్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు ,తిరుమలకుంట సర్పంచ్ కే రాజేష్ గారు,రెడ్డిగూడెం సర్పంచ్ వెంకట్ రమణ, టెలికాం అడ్వైసరీ కమిటీ సభ్యులు పి రామ లక్ష్మయ్య ,ఎంపీడీఓ బి అప్పారావు ,అగ్రికల్చర్ కాలేజ్ డీన్ హేమంత్ కుమార్,అగ్రికల్చర్ ఏడి రవి కుమార్, అగ్రికల్చర్ ఏఓ శ్రీనివాస్ , తిరుమలకుంట గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలను సందర్శించిన డీపీవో

**తాండూర్, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) :**



తాండూర్ మండలంలోని చౌటపల్లి, రేచిని గ్రామపంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావు సోమవారం సందర్శించారు. చౌటపల్లి గ్రామపంచాయతీ పిఎం – ఏజేఏవై, పథకానికి ఎంపికైన సందర్భంగా, ఎంపిక చేసిన పనుల వివరాలను డీపీవో అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు అందరికీ అందే విధంగా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలించి, ప్రతి మురికి నీటి కాలువ చివరలో ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. ఆ తర్వాత రేచిని గ్రామపంచాయతీలో డ్రైన్స్, వాటర్ పంపులు, ఇందిరమ్మ ఇళ్లను తనిఖీ చేశారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. నర్సరీ, వైకుంతధామం, సెగ్రిగేషన్ షెడ్‌లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్,ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీవో అనిల్ కుమార్, సర్పంచులు సునీత, రాంబాయి, పంచాయతీ కార్యదర్శులు వసంత, శ్రీనివాస్, నాయకులు దత్తుమూర్తి, రఘు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## “రైతు ముంగింట్లో శాస్త్రవేతలు “కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట, (జర్నలిస్ట్ ఫైల్) :**





అశ్వరావు పేట మండలం తిరుమలకుంట గ్రామంలో సోమవారం నిర్వహించిన “ రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు “ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడం తక్కువ యూరియా వాడి సాగు ఖర్చులు తగ్గించడం, సాగు నీటి యాజమాన్యం, వ్యవసాయానికి అవసరం అయిన ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు కొనుగోలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలి అని రైతులకు సూచించారు. అంతరం అశ్వరావుపేటలోని ప్రాథమితి వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు ,తిరుమలకుంట సర్పంచ్ కే రాజేష్ ,రెడ్డిగూడెం సర్పంచ్ వెంకట్ రమణ, టెలికాం అడ్వైసరీ కమిటీ సభ్యులు పి రామ లక్ష్మయ్య ,ఎంపీడీఓ బి అప్పారావు, అగ్రికల్చర్ కాలేజ్ డీన్ హేమంత్ కుమార్,అగ్రికల్చర్ ఏడి రవి కుమార్, అగ్రికల్చర్ ఏఓ శ్రీనివాస్,తిరుమలకుంట గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో మహావీర్ టిఫిన్ సెంటర్ ప్రారంభం



**బెల్లంపల్లి (జర్నలిస్ట్ ఫైల్):** బెల్లంపల్లి పట్టణం 12వ వార్డు కాల్‌టెక్స్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహావీర్ టిఫిన్ సెంటర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుతిరుమలవాసు,నిచ్చకోల వంశీ, రామ్‌మూర్తి, శ్రావణ్ కుమార్ నాయకులు నెల్లి రమేష్, శంకర్ సింగ్, పీక లక్ష్మణ్, పోలు శ్రీనివాస్, రాజలింగు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, నాయకులను హోటల్ యజమానులు శాలువాలతో సత్కరించారు.

## తాళం వేసిన ఇండ్లే టార్గెట్....

**-కారేపల్లి ఎస్సై బైరు గోపి**

**సింగరేణి, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) :**



కారేపల్లిలో చోరీలతో హడలెత్తిస్తున్న దొంగ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. తాళ్లం వేసిన ఇండ్లే టార్గెట్‌గా రాత్రి సమయంలో దొంగతానాలకు పాల్పడుతున్న వ్యక్తిని సీసీఎస్, కారేపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించి కారేపల్లి ఎస్సై బైరు గోపి తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం ఖిల్లా బజార్‌కు చెందిన ఎండీ.మతీన్ ఆరు కేసులలో ప్రధాన నిందితుడు. కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మతీన్ పై దొంతనం కేసులు, మధిర, బోనకల్, పెద్దపల్లి జిల్లాలో ఒక్కొక్క కేసు నమోదు అయినట్లు ఎస్సై తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి నిందితుడిని సోమవారం కారేపల్లి ఆటో స్టాండ్ వద్ద గుర్తించి అరెస్ట్ చేసి అతని వద్ద నుండి మూడు తులాల బంగారం,20 తులాల వెండి అభరణాలు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడునికి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

# ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు

**-పిల్లలు చదువు, ఆటల్లో రాణించాలి - సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-పిల్లలకు ఆటల పోటీల పరికరాల పంపిణీ**



**తంగళ్లపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం పిల్లలు చదువు ఆటల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అకాంక్షించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 కార్యాచరణలో భాగంగా బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఆటల పరికరాలు, వాలీ బాల్ లు పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థుల నృత్యం ఆలోచింపజేసింది.అంగన్వాడీ కేంద్రానికి పిల్లల ఎందరు వస్తున్నారు రోజు పోషకాహారం ఇస్తున్నారా కలెక్టర్ ఆరా తీశారు షి టీమ్ నంబర్ 87126 56425, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, టెలీ మానస్ 14416 హెల్ప్ లైన్ పై వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పిల్లల భద్రత అభివృద్ధి బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లదని పేర్కొన్నారు. పిల్లలు నిర్భయంగా మాట్లాడాలని తెలిపారు.తమకు నచ్చిన ఆటలు ఆడాలని, కచ్చితంగా చదవాలని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు.సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. వేసవి సెలవుల్లో ఇంట్లో తల్లికి సహాయం చేయాలని, తండ్రి వృత్తిని పరిశీలిస్తూ సహాయం చేయాలని వివరించారు.ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. ఎక్కువ శాతం హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. తమ ఇంట్లో ద్విచక్ర వాహనం ఉన్న వారు హెల్మెట్ ధరించి బయటికి వెళ్లేలా కుటుంబ సభ్యులు సూచించాలని తెలిపారు.తమ, కుటుంబ రక్షణ కోసం హెల్మెట్ తీసుకోవాలని సూచించారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలకు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు అక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు, ఆట పరికరాలు పంపిణీ చేశామని వెల్లడించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.ఆర్ బీ ఎస్ కే వాహనాలు ద్వారా పిల్లలను హాస్పిటల్ తీసుకువెళ్తారని వివరించారు. పిల్లలను దత్తత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేసుకోవాలని, పూర్తి వివరాలు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, దీంతో తాము అనుకున్న లక్ష్యం సులువుగా చేరుకుంటారని పేర్కొన్నారు. డ్రగ్స్ కు బానిస అయితే శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టపోతారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,జిల్లా వైద్యాధికారి రజిత,తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ గాధగోని సాగర్, సీడీపీఓ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## నగల కోసం నమ్మించి హత్య: 24 గంటల్లోనే హంతకుడి అరెస్టు

**సైబరాబాద్(జర్నలిస్ట్ ఫైల్):** ఆభరణాల కోసం ఒక మహిళను నమ్మించి హోటల్‌కు తీసుకెళ్లి, గొంతు నులిమి చంపిన ఉదంతంలో నిందితుడిని సైబరాబాద్ కమీషనరేట్ లోని చందానగర్ పోలీసులు 24 గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు.సీఐ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోలిపేటకు చెందిన మండల కుమార్ (47), పటాన్‌చెరు పరిధిలోని ఇంద్రేశంకు చెందిన నర్సమ్మ (39)తో పరిచయం పెంచుకుని ఈనెల 26న చందానగర్‌లోని ఓ హోటల్‌కు తీసుకెళ్లాడు. అక్కడ గది నంబరు 405లో ఆమెను చున్నీతో గొంతు నులిమి హత్య చేసిన అనంతరం, బాధితురాలి వద్ద ఉన్న 2.36 గ్రా. బంగారు కమ్మలు, 444 గ్రాముల వెండి పట్టీలు, 33.85 గ్రాముల వెండి మెట్టెలు, మొబైల్ ఫోన్‌ను దొంగిలించి పరారయ్యాడు. ఘటనపై కేసు నమోదు చేసిన సీఐ విజయ్ బృందం సాంకేతిక ఆధారాలతో వేగంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని సోమవారం అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఆర్సీపురం ఏసీపీ శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో చందానగర్ పోలీసులు ఈ కేసును ఛేదించి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

## గోమాతకు సముచిత గౌరవం దక్కాలి



**శేరిలింగంపల్లి :** సమాజంలో గోమాతకు ప్రత్యేకగౌరవం దక్కాలని, గోవధ నిషేధ చట్టాన్ని ప్రభుత్వం కఠినంగా అమలు చేయాలని సిద్దిపేట జిల్లా వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠాధిపతి వీరధర్మజ స్వామి, బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి బోనకుర్తి విఠల్ డిమాండ్ చేశారు. సోమవారం గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా గోవధ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు కావాలని, గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారికి జీవిత ఖైదు విధించాలని కోరారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో గోమూత్రం, పేడ ప్రాముఖ్యతపై పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేసి, రసాయన ఎరువులను నిరోధిస్తూ గో ఆధారిత వ్యవసాయం చేసేలారైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు స్థానిక పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ నిధులను అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి ప్రతినిధి పుట్ట వినయ్ గౌడ్, దీపక్, పరమేశ్వర్, బచనారాం, ఓం ప్రకాష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర కమిటీ సభ్యునిగా చెల్పూరి రాము



**ఇల్లంతకుంట (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 23 నుండి 25 వరకు కొత్తగూడెంలో రాష్ట్ర మూడో మహాసభలు జరిగినాయి ఈ మహాసభల్లో రాబోయే మూడు సంవత్సరాలకు నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ రైతుల పక్షాన పోరాడినటువంటి జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన చెల్పూరి రాము. ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని. సోమవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రాబోయే రోజుల్లో రైతాంగ సమస్యలపై నిరంతర కార్యక్రమాలు పోరాటాలు చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్, మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వర్ణ వెంకటరెడ్డి, మిల్కూరి వాసుదేవ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాపై నమ్మకంతో రాబోయే రోజుల్లో యువ రైతు నాయకుడిగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల నిరంతరం అధ్యయనం చేసి పరిష్కార దిశగా ఆందోళన పోరాటాలు చేస్తానని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశం ప్రారంభం....



**తంగళ్లపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల సందడి కనిపిస్తుండటం చాలా సంతోషంగా ఉందని జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. నూతన గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇళు లేని నిరుపేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు.ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కడ చూసినా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, గృహ ప్రవేశాలు జోరుగా సాగుతున్నాయని పేర్కొన్నారు.త్వరలో మరో విడత ఇళ్ల నిర్మాణాల జాబితాను అర్హులైన వారికి అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత – రమేష్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోనీ), యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేల రాజు,ఏం సి డైరెక్టర్ పొన్నాల పరుశరం,ఆసాని బాలరాజు, కృష్ణారెడ్డి కందుకూరి మనోజ్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బాలసాని ఉమేష్ గౌడ్,నర్ర బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ ఈసీగా బాధ్యతల స్వీకరణ



**తాండూర్, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) :** తాండూర్ మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈసీగా ఐ.కుమారస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు గ్రామీణ అభివృద్ధి సంస్థ డీఆర్డీఏ జిల్లా కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం డిప్యుటేషన్‌పై తాండూర్ మండల ఈసీగా బాధ్యతలు స్వీకరించారు.

## కారేపల్లిలో ఎరువుల దుకాణాలు బంద్

**సింగరేణి, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) :**



తెలంగాణ ఫెర్టిలైజర్స్,పెస్టిసైడ్ అండ్ సీడ్ డీలర్ల సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపు లో భాగంగా సోమవారం సింగరేణి మండలంలో ఎరువుల దుకాణాలు బంద్ విజయవంతమైంది.ఎరువుల సరఫరాలో రవాణా చార్జీల భారం డీలర్లపై పడకుండా ప్రభుత్వమే భరించాలని, ఎరువుల కొనుగోలుకు లింకులు పెట్టవద్దని, వ్యవసాయ సీజన్‌కు సరిపడా ఎరువులను కొరత లేకుండా ప్రైవేట్ డీలర్లకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ డీలర్ల అసోసియేషన్ బంద్‌కు పిలుపునిచ్చింది.ఈ బంద్‌తో మండలంలోని అన్ని దుకాణాలు బంద్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి డీలర్ల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధఅతం చేస్తామని అసోసియేషన్ మండల నాయకులు హెచ్చరించారు. ఈ బంద్‌కు రైతులు సైతం సంఘీబావం తెల్పారు.ఈ కార్యక్రమంలో డీలర్లు సురేందర్ మనియార్, రావూరి కిషన్‌రావు, భాగం నాగేశ్వరరావు, అజ్మీర నాగేశ్వరావు, అజ్మీర నరేన్, ముక్క సీతారాములు, కాటేపల్లి కార్తీక్, ఆంగోత్ వినోద్‌కుమార్,గుగులోత్ మోహన్, గణేష్, రైతులు పాల్గొన్నారు.

# అలనాటి అల్లరి జ్ఞాపకాలే ఆనందం




పులిచెర్ల, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : చిత్తూరు జిల్లా పులిచెర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004--05 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల గెట్-టు-గెదర్ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై, పాత జ్ఞాపకాలను స్మరించుకున్నారు. పాఠశాల రోజులలో జరిగిన అల్లరి, ఉపాధ్యాయుల శిక్షలు, ఆటలు, మిత్రులతో గడిపిన మధుర క్షణాలు ఇవన్నీ గుర్తుచేసుకుంటూ పాల్గొన్న వారు ఉల్లాసంగా గడిపారు. అనంతరం, జీవిత ప్రయాణంలో ప్రతి ఒక్కరి కుటుంబ పరిస్థితులు, అభివృద్ధి గురించి పరస్పరం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి ఉపాధ్యాయులు గిరిజ, వెంకటరమణారెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, అన్సర్ భాష, కగేంద్రలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వారి బోధనల వల్లే తాము జీవితంలో స్థిరపడ్డామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమం మధ్యాహ్నం వరకు ఉత్సాహంగా కొనసాగి, అందరికీ మరపురాని అనుభూతులను మిగిల్చింది. అనంతరం, మధుర స్మృతులతో పాల్గొన్న వారు తమ తమ ఇళ్లకు ఆనందంగా తిరిగి వెళ్లారు.

## భక్తిరసంలో మునిగిన కల్లూరు
## వాసవీ అమ్మవారి జయంతి ఘనోత్సవం



పులిచెర్ల, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన అమ్మవారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. నగర సంకీర్తన కార్యక్రమాన్ని భక్తులు ఉత్సాహంగా నిర్వహించారు. సాయంకాలం అమ్మవారిని పురవీధుల్లో విహరింపజేసి భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆత్మగౌరవం, అహింస, త్యాగనిరతికి ప్రతీకగా నిలుస్తూ, ఆమె బోధనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని భక్తులు పేర్కొన్నారు. జయంతి ఉత్సవాల నిర్వహణలో ఆర్యవైశ్య సంఘం నిర్వాహకులు, సభ్యులు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమ ఏర్పాట్లను సమర్థంగా పర్యవేక్షించి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

## ఎస్సై చిరుమామిళ్ళ వెంకట్ సత్వర స్పందనతో యువతికి తప్పిన ముప్పు

-ఎస్పీ వకుల్ జిందల్ అభినందనలు. శక్తి యాప్ అలర్ట్‌కు వెంటనే స్పందించిన ఎస్సై వెంకట్--మోమెంటో, ప్రశంసా పత్రం అందజేసిన ఎస్పీ వకుల్ జిందల్

శక్తి యాప్‌తో వేధింపుల నుంచి యువతి రక్షణ

సత్వర స్పందనకు మంగళగిరి రూరల్ పోలీసులకు ఎస్పీ వకుల్ జిందల్ ప్రశంసలు




గుంటూరు, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : గుంటూరు జిల్లాలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి ఓ యువతిని ప్రమాదం నుంచి కాపాడిన ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసుల సేవలను అభినందించారు. వివరాల్లోకి వెళితే..ఏప్రిల్ 23 అర్ధరాత్రి సమయంలో విజయవాడ బస్టాండ్ నుంచి నంబూరు గ్రామానికి వెళ్తున్న యువతిని ఓ ఆటో డ్రైవర్ వేధించాడు. ఆపదలో ఉన్న యువతి తన మొబైల్ ఫోన్‌లో ఉన్న శక్తి యాప్ ద్వారా వెంటనే పోలీసుల సహాయం కోరింది. యాప్ ద్వారా వచ్చిన సమాచారం అందుకున్న శక్తి కంట్రోల్ కేంద్రం తక్షణమే స్పందించి, మంగళగిరి రూరల్ పోలీసులను అప్రమత్తం చేసిందన్నారు. యాప్‌లో లభించిన లొకేషన్ ఆధారంగా ఎస్సై చిరుమామిళ్ళ వెంకట్, హెడ్ కానిస్టేబుల్ రామలింగేశ్వరరావు తదితర సిబ్బంది వేగంగా ఘటన స్థలానికి చేరుకుని యువతిని సురక్షితంగా రక్షించారు. ఎస్సై చిరుమామిళ్ళ వెంకట్ సత్వర స్పందనతో యువతికి పెద్ద ముప్పు తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విశేష సేవలు అందించిన ఎస్సై చిరుమామిళ్ళ వెంకట్ కి మొమెంటో, ప్రశంసాపత్రాన్ని అందించి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అలాగే హెడ్ కానిస్టేబుల్ రామలింగేశ్వరరావు ని కూడా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ..అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ప్రజలకు భద్రతా కవచంలా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లలో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు.

## పనితీరు వైఫల్యంపై పుంగనూరు ఇంచార్జ్ గట్టి హెచ్చరిక



పులిచెర్ల, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : చిత్తూరు జిల్లా రొంపిచర్లలో సోమవారం నిర్వహించిన సమావేశంలో పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మండల స్థాయి అధికారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. గ్రామాల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు.

పులిచెర్ల మండల అధికారులతో, ఉపాధి హామీ సిబ్బందితో జరిగిన చర్చల్లో కూలీల సంఖ్య తగ్గిపోవడం, పనుల కల్పనలో జరుగుతున్న లోపాలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సమన్వయం లేకపోతే పనులు ముందుకు సాగవు. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి, పైస్థాయికి నెట్టేయడం సరికాదు" అని స్పష్టం చేశారు. పంచాయతీ అభివృద్ధి అధికారులతో జరిగిన సమావేశంలో తాగునీటి సమస్యపై ఆయన నేరుగా ప్రశ్నించారు. వేసవి కాలంలో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి రావొద్దని, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని గట్టిగా పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు గ్రామాల నుంచి వచ్చిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన రామచంద్రారెడ్డి, నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పులిచెర్ల సింగిల్ విండో అధ్యక్షుడు లెక్కల ధనంజయ నాయుడు, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, బండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## "హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

ఘనంగా ముగిసిన సౌత్ జోన్ షూటింగ్ పోటీలు

- క్రీడాకారులన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి : పాఠశాల సీఈవో ప్రతాప్ రెడ్డి




గార్లదిన్నె, (జర్నలిస్ట్ ఫైల్) : గత రెండు రోజులుగా సింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామం నందు ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడామైదానంలో జరుగుతున్న ఐదవ సబ్ జూనియర్ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా సోమవారం ముగిశాయి . ముగింపు కార్యక్రమానికి హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సీ.ఈ.వో ప్రతాపరెడ్డి హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని నిత్యం క్రీడలు సాధనం చేయడం ద్వారా ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏ.జీ.ఎం. శంకర్ నారాయణ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని , క్రీడల వలన ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశరాముడుని ప్రత్యేకంగా శాలువాతో అభినందించారు. పోటీలకు సహకరించిన హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జి.ఎం. సుబ్బారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అబ్జర్వర్ చంద్రశేఖర్ , పోటీల నిర్వాహకుడు నాగరాజా , కోశాధికారి విజయ్ కుమార్ , సభ్యులు నాగరాజు , శౌరి కుమార్ , సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి , సునీత, సరిత, జానకి , నాగవేణి , తేజస్విని తదితరులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. సబ్ జూనియర్ బాలుర విభాగంలో విజేతలుగా ఆంధ్ర ప్రదేశ్ , ద్వితీయ విజేతగా పుదుచ్చేరి , తృతీయ విజేతగా తెలంగాణ జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో విజేతగా ఆంధ్రప్రదేశ్ , ద్వితీయ విజేతగా పుదుచ్చేరి తృతీయ విజేతగా కర్ణాటక జట్లు నిలిచాయి.

## పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదు - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, (జర్నలిస్ట్ ఫైల్) : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డిపిఓ మరియు జడ్పీ సీఈఓ నాగరాజునాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 399 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ లో 216 అర్జీలను, 183 అర్జీలను ఇతర శాఖలకు సంబంధించి స్వీకరించడం జరిగింది. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. గడువులోపు అర్జీలను పరిష్కరించడం ఎంతో ముఖ్యమైనదన్నారు. ప్రతిరోజు అర్జీలపై అయా శాఖల జిల్లా అధికారులు మానిటర్ చేయాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా గడువుతీరిన అర్జీలను పరిష్కరించడం చేయాలన్నారు. ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీల పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిసి వీర్రాజు, డిఆర్డిఏ పిడి శైలజ, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిసిఓ అరుణకుమారి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడిలో పట్టపగలే భారీ దొంగతనం

బంగారం వ్యాపారి పై

దాడి చేసి కేజీ బంగారాన్ని అపహరించిన గుర్తుతెలియని దుండగులు



ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : పల్నాడు జిల్లా కారంపూడి :పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యాపారి శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్న పోలీసులు మాచర్ల నియోజకవర్గం కారంపూడిలో సినీ పక్కిలో సోమవారం మధ్యాహ్నం పట్టపగలే గుర్తుతెలియని వ్యక్తులు బంగారు వ్యాపారి పై దాడి చేసి సుమారు కేజీ బంగారాన్ని ఎత్తుకెళ్లిన ఘటన కారంపూడిలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే వినుకొండకు చెందిన శ్రీనివాసరావు అనే వ్యాపారి బంగారపు వస్తువులను బంగారం షాపులకు సరఫరా చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఎప్పటిలాగే సోమవారం కారంపూడి వచ్చిన శ్రీనివాసరావు పై ఆంధ్రబ్యాంకు ఎరువుల కొట్ల సెంటర్ లో వ్యాపారి పై దాడి చేసి సుమారు కేజీ బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. వ్యాపారి శ్రీనివాసరావు రాకపోకలను గుర్తించిన దుండగులు పథకం ప్రకారమే ఈ దాడికి పాల్పడి ఉంటారనే అనుమానం కూడా ప్రజలలో ఉంది. అంతేకాకుండా దుండగులు నిత్యం జనాలు ఉండే ప్రాంతంలో దాడిచేసి బంగారాన్ని ఎట్టుకెళ్లిన ఘటనతో కారంపూడిలో భయానక వాతావరణం చోటుచేసుకుంది. శ్రీనివాసరావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏదిఏమైనా ఈ సంఘటన పల్నాడు ప్రాంతంలో సంచలనంగా మారిందని చెప్పవచ్చు.

## "రీ సర్వేకు సహకరించండి తహసిల్దార్ రాజేశ్వరి"




తాడేపల్లిగూడెం ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : రీ సర్వేకు రైతులు సహకరించాలని తాడేపల్లిగూడెం తాసిల్దార్ రాజేశ్వరి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో ని రైతు సేవా కేంద్రంలో రి సర్వే పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజేశ్వరి మాట్లాడుతూ రి సర్వేకు రైతులు అన్ని విధాల సహకరించాలని కోరారు. సర్వే సమయంలో సంబంధిత రైతులు తమ వద్ద ఉన్న డాక్యుమెంట్స్ ను తీసుకొని రావాలని కోరారు. రీ సర్వే గురించి రైతుల ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. డిటి కాళీ కృష్ణ మాట్లాడుతూ నవాబు పాలెం గ్రామాన్ని మొదటి దఫా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తామని, ఈ సర్వేలో విజయం సాధించామని తెలిపారు. రెండవ దఫాలో వీరంపాలెం, మూడవ ద ఫాలో తాడేపల్లి, చిన్న తాడేపల్లి గ్రామాలు, నాలుగవ దఫాలో కడియద్ద, కృష్ణయ్య పాలెం గ్రామాలు, ఐదో దఫాలో ఆరుగొలను, మాధవరం గ్రామాల్లో ఈ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరుగొలను రెవెన్యూ గ్రామంలో ఆరుగొలను, కొత్తూరు, దండ గర్ర గ్రామాలు ఉన్నాయని తెలిపారు. 1920లో సర్వే చేశారని, బ్రిటిష్ హయాంలో జరిగిందని, ఇప్పటికి వంద సంవత్సరాలు కాగా, దానినే ఇప్పటివరకు ఆధారం చేసుకుని సర్వే చేస్తున్నామని తెలిపారు. సర్వే చేసే సమయంలో సంబంధిత రైతులకు సమాచారం అందిస్తామని ఆ సమయంలో తమ వద్ద ఉన్న డాక్యుమెంట్స్ తో రావాలని కోరారు. ఆరుగొలనులో 2257 ఎకరాలు, కొత్తూరులో 1029 ఎకరాలు, దండగర్లో 1511 ఎకరాలు ఉన్నాయని, ఇందులో ప్రభుత్వ ప్రైవేటు భూములు కూడా ఉన్నాయని వివరించారు. ఈ సర్వే సమావేశంలో రైతుల అడిగిన ప్రశ్నలకు ఎమ్మార్వో, డిప్యూటీ తాసిల్దార్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ చక్రవర్తి, వీఆర్వో దివ్య, టిడిపి నాయకులు వట్టూరి రాంబాబు, చిక్కాల చిరంజీవి, అడపా అప్పలరాజు, ఆరుగొలను, కొత్తూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రాచీన కలలను గుర్తు చేయడమే బాల వికాస్ కేంద్రాల లక్ష్యం




మార్కాపురం, (జర్నలిస్ట్ ఫైల్) : బాలవికాస్ కేంద్రాల ద్వారా మన ప్రాచీన కలలను సమాజానికి గుర్తు చేయడమే బాలవికాస్ కేంద్రాల లక్ష్యమని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సంస్కృతి ప్రముఖ శ్రీ కోట సునీల్ కుమార్ అన్నారు స్థానిక వివేకానంద విద్యాపీఠం పాఠశాల నందు జిల్లా ఉపాధ్యాయ కన్వీనర్ శివ ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమరసత సేవా ఫౌండేషన్ బాలవికాస్ కేంద్రాల వార్షికోత్సవానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ మత్స్యకార కాలనీలో దేవాలయాల ఏర్పాటు చేయటం అదే కులం నుంచి ఒక వ్యక్తిని అర్చకునిగా ఎంపిక చేసి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అర్చక శిక్షణ ఇచ్చి అర్చకులుగా ఏర్పాటు చేయటం స్థానికంగా ఇంటర్ డిగ్రీ చదువుకున్న ఆచార్యుడు మాతాజీ ల ద్వారా ఆ కాలనీలోని విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం ఆట పాట కళల బడి పేరుతో బాలవికాస్ కేంద్రాల ద్వారా చైతన్యం కల్పించడం ఏడాది పాటు అక్కడ నేర్చుకున్న విషయాలని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో అద్భుతంగా ప్రదర్శన చేయడం జరిగిందని తెలిపారు తర్లుపాడు ఎంఈఓ అచ్యుత సుబ్బారావు మాట్లాడుతూ బాల వికాస్ కేంద్రాల ద్వారా నేర్చుకునే వివిధ రకాల పాటలు, నీతి పద్యాలు, విద్యార్థిని విద్యార్థులకు ధార్మిక చైతన్యశీ అలవడుతుందని అన్నారు కంబం ఎంఈఓ తుంబేటి శ్రీనివాసులు మాట్లాడుతూ అక్కడ నేర్పించే సంస్కారం వల్ల పిల్లల్లో సత్ప్రవర్తన, ఆటల ద్వారా మానసిక ఉల్లాసం ఉత్తేజం ఏర్పడుతుందని తెలిపారు జిల్లా కన్వీనర్ పానుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలో ఏడు మండలాల్లో బాలవికాస్ కేంద్రాలు ప్రతిరోజు సాయంకాలం రెండు గంటలపాటు చాలా చక్కగా నిర్వహణ జరుగుతుంది అనడానికి ఈరోజు పిల్లలు చూపిన ప్రతిభ నిదర్శనమని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ , ఏలూరు లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్, ఆదియోగి ఫౌండేషన్ ల ప్రతినిధులు మరియు దాతల ద్వారా అల్పాహారంమరియు భోజనం, వివిధ రకాల బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యకర్తలు తంగిరాల పద్మావతి,బండారు మాధవి, గుంటక వనజాక్షి,అపర్ణ, అవిశినేని రమణయ్య, అచ్యుతరావు,శ్రీనివాస్,భాగ్యలక్ష్మి మరియు కార్యకర్తలు పాల్గొన్నా.

## ఖమ్మం లో ఘనంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266 వ జయంతి వేడుకలు



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. సమాజ సేవలో అచంచల నిబద్ధతతో, ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడిగా ఆయన చిరస్మరణీయులు. విద్య, సంస్కృతి, ధార్మిక విలువలను పరిరక్షిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించిన నాయకుడిగా ఆయన నిలిచారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమాజాభివృద్ధికి మనమంతా కట్టుబడి పనిచేయాలని సంకల్పిద్దాం సోమవారం సర్వజ్ఞ స్కూల్ లో జరిగిన కార్యక్రమం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వాసిరెడ్డి భారతిరాణి, సర్వజ్ఞ, రెజోనెన్స్ విద్యాసంస్థల చైర్మన్ నాగేంద్ర కుమార్, నీలిమ,మల్లికార్జునరావు, వీరభద్రం,నాగేశ్వరరావు, భారత్,లక్ష్మీప్రభాకర్ రావు,జగన్మోహన్రావు,కృష్ణ,రాధా కృష్ణ,తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ లో రాజావాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి ని అధికారికంగా నిర్వహించారు. నాగార్జున సాగర్ ఆనకట్ట నిర్మాణం లో కీలక పాత్ర పోషించి తెలంగాణ అభివృద్ధికి కృషి చేసిన ఘనత ఆయనది. కనుక తెలంగాణా ప్రభుత్వం కూడా ఈ జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాజవాసి రెడ్డి వంశస్తులు కోరుతున్నారు.

## మంగళవారం ఉదయం నాటికి డీజిల్ లేని బంకులకు డీజిల్ సరఫరా

- జిల్లాలో డీజిల్ కొరత లేకుండా మామూలు పరిస్థితికి తీసుకువస్తాం
- కలెక్టరేట్ లో 7569296272 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లాలో రబీ ధాన్యం లారీలకు, ఆక్వా కు 12 వేల లీటర్లు డీజిల్ అందించాం
- జిల్లాలో వ్యవసాయం, ఆక్వా, అత్యవసర మెడికల్ వాహనాలకు ప్రాధాన్యతను ఇస్తున్నాం



ఏలూరు, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లాలో డీజిల్ సమస్యకు మంగళవారం ఉదయం నాటికి సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరతపై జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 232 పెట్రోల్, డీజిల్ రిటైల్ ఔట్లెట్లు ఉన్నాయని, వాటిలో డీజిల్ అయిపోయిన బంకు లకు మంగళవారం ఉదయం లోగా పూర్తి స్థాయిలో సరఫరా చేసి జిల్లాలో డీజిల్ కొరత లేకుండా మామూలు పరిస్థితికి తీసుకువస్తామని చెప్పారు. జిల్లాలో రోజుకు సగటున 350 కిలోలేటర్ల వినియోగం ఉండగా, ప్రస్తుతం 500 కిలోలీటర్ల వరకు కొనుగోలు చేస్తున్నారని, జిల్లాలో డీజిల్ కొరత ఉంటుందన్న సామజిక మాధ్యమాలలో శనివారం అవాస్తవాలు వ్యాప్తి చెందడం కారణంగా ఆందోళనతో ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసారని, ఆ కారణంగా జిల్లాలో డీజిల్ సరఫరా సమస్య కలిగిందన్నారు. ప్రస్తుతం 600 కిలోలేటర్ల వరకు ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆదివారం అయినప్పటికీ ఆయిల్ కంపెనీల వారితో మాట్లాడి కొంతమేర ఆయిల్ సరఫరా చేయించడం జరిగిందన్నారు. డీజిల్ పూర్తిగా అయిపోయిన బంక్ లను గుర్తించి సోమవారం రాత్రి నుండి మంగళవారం ఉదయం నాటికి సదరు బంక్ లలో పూర్తిస్థాయిలో డీజిల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుని సాధారణ పరిస్థితికి తీసుకువస్తున్నామన్నారు. ప్రస్తుత పరిస్థితిని అనుకూలం చేసుకుని డీజిల్ ని దారిమళ్లించే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. డీజిల్ సమస్యలు తెలియజేసేందుకు కలెక్టరేట్ లో 7569296272 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎక్కడైనా రబీ ధాన్యం సరఫరా వాహనాలకు , ఆక్వా రైతులకు డీజిల్ సమస్య ఉన్నట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి పరిష్కారం పొందవచ్చున్నారు. జిల్లాలో రబీ ధాన్యం రవాణా, ఆక్వా రైతులకు, అత్యవసర వైద్య వాహనాలకు తహసీల్దార్లు, రైతు సేవా కేంద్రాల ద్వారా 432 అనుమతులు మంజూరు చేసి, 12 వేల లీటర్లు అందించడం జరిగిందన్నారు. ప్రజలు పానిక్ కొనుగోళ్లు చేయకుండా అందరూ చూడాలన్నారు. ఆర్టీసీ సర్వీసులకు ఎటువంటి డీజిల్ కొరత లేదని, వారికి గారేజ్ లలో ప్రత్యేకంగా బంక్ లు ఉంటాయని, వాటికి అవసరమైన డీజిల్ ను ఆయిల్ కంపెనీల వారు సరఫరా చేస్తున్నారన్నారు. ఆక్వా పరిశ్రమకు సంబంధించి విద్యుత్ సరఫరా సమస్యలను 30 ని.లలో పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ అవసరానికి మించి డీజిల్ కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటే ప్రస్తుత వేసవి దృష్ట్యా అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కావున ప్రజలు వారికి అవసరాల మేరకే కొనుగోలు చేయాలన్నారు. పానిక్ డీజిల్ కొనుగోళ్లు చేయకుండా సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్ తో మాట్లాడి ప్రజలు పానిక్ కొనుగోళ్లు చేయకుండా కోరడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ట్రైనీ కలెక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, డిఎస్ఓ బాబు విలియమ్స్, ప్రభృతులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో పెట్రోల్ డీజిల్ 'షాక్' లేదు

### బంకుల్లో డీజిల్ ఉన్న నో స్టాక్ బోర్డులు






ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : పల్నాడు జిల్లా కారంపూడి :కలెక్టర్ ఆదేశాలతో అధికారుల తనిఖీలు... వాహనదారులకు ఊరట పల్నాడు జిల్లాలో పెట్రోల్ బంకుల్లోని డీజిల్, పెట్రోల్ స్టాక్ ఉన్న లేదు అంటూ నో స్టాక్ బోర్డులు ఆయా బంక్ యజమానులు ఏర్పాటు చేశారు.. దీంతో పెట్రోల్ డీజిల్ కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మీడియా ద్వారా ప్రచారం జరిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు తనిఖీలు చేయగా స్టాక్ ఉన్నట్లు తెలిసింది. దీంతో అధికారులు దగ్గరుండి నో స్టాక్ బోర్డులు తీసివేసి పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చేయడంతో వాహనదారులకు ఊరట లభించింది.. పెట్రోల్, డీజిల్ కృత్రిమంగా కొరత సృష్టించడమే గాని కొరత ఏమి లేదని అధికారులు తెలుపుతున్నారు... పల్నాడు ప్రాంత ప్రజలు జిల్లా కలెక్టర్ మరియు అధికార యంత్రాంగానికి డీజిల్ పెట్రోల్ కొరత లేకుండా చూడటంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.....

## కాన్సర్ బాధితుడికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా



నంద్యాల, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : నంద్యాల పట్టణం బొమ్మలసత్రం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్‌లో తీవ్ర క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న తంబాళ్లి వీరకుమార్ కుటుంబ సభ్యులు తమ సమస్యను వివరించగా, వెంటనే స్పందించిన నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి రెడ్డి భరోసా ఇచ్చారు. హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో థెరపీ చికిత్స కోసం అవసరమైన రూ 2,40,000 (రెండు లక్షల నలభై వేల రూపాయలు) విలువైన సిఎంహెచ్ ఎస్



అనుమతి పత్రాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు. నంద్యాల లలో వారి సమస్యను విన్న వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ఆర్డర్స్ ఇష్యూ చేపించారు. సహాయం అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వీరకుమార్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## భీమవరం తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు ఏబీఎన్ రాధాకృష్ణ పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన వైసీపీ శ్రేణులు "



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : ఏబీఎన్ రాధాకృష్ణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు వారి భార్యల పట్ల చేసిన అసభ్యకర్వ వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రతి నియోజకవర్గ పోలీస్ స్టేషన్లో ఏప్రిల్ 9 తేదీన ఫిర్యాదు చేయడం జరిగింది . ఆ ఫిర్యాదు పట్ల పోలీసులు తగిన చర్యలు తీసుకోనందున ఈరోజు భీమవరం ఎస్పీ ఆఫీసులో ఎస్పీ కి మరి ఒకసారి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు పిలుపు మేరకు తాడేపల్లిగూడెం నుండి వైసీపీ శ్రేణులు వడ్డీ రఘురాం నాయుడు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏడు నియోజకవర్గాలు ఇన్చార్జీలు పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరు ఉమాబాల తదితరులు ఎస్పీని కలిశారు ఈ కార్యక్రమంలో కౌరు శ్రీనివాస్ (ఎమ్మెల్సీ)పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త గుడాల శ్రీహరి గోపాలరావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త వడ్డీ రఘురామ నాయుడు, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మరియు నాయకులు పెద్ద ఎత్తున అభిమానులు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మరియు పెట్రోలు,డీజిల్ కొరత వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం చాలా దుర్మార్గపు చర్య అని ప్రతి ఒక్కరు ఖండించారు.

## ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షునిగా మండేల శ్రీరామ్మూర్తి..!

- నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక..




రాజమహేంద్రవరం, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్ల్యూజే) జిల్లా నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా మండేల శ్రీరామ్మూర్తి, కార్యదర్శిగా ఎస్ వి వి. సత్యప్రసాద్, కోశాధికారిగా కర్రి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా కోసూరి అప్పారావు, కర్రి శ్రీనివాసరెడ్డి, యెనుముల విశ్వనాథం, పి.గంగరాజు, టి.రాము, సహాయ కార్యదర్శిలుగా ఎంబివి.సారథి, ఉండమట్ల దుర్గాప్రసాద్, నవదుర్గారెడ్డి, మహిపాల పాండురాజు, అప్పన చంద్రగుప్త లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే వీరితోపాటు.. ఎగ్జిక్యూటివ్‌కమిటీ సభ్యులుగా లక్ష్మీనారాయణ, పాపారావు, తమలంపూడి వెంకటరెడ్డి, చింతా వీరాఘవరెడ్డి, ఎన్.రామకృష్ణ, కె.శ్రీనివాసరావు, సిర్రా కృపారావు, కెవివి. సత్యనారాయణ, రమేష్‌రాజా లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం ను.. రాష్ట్ర ప్రతినిధులు.. డి. సోమసుందరం, స్వాతిప్రసాద్, ఎన్నికల అధికారి దురాని, ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సారధి తదితరులు ఘనంగా సత్కరించారు. జర్నలిస్టు సభ్యులంతా శుభాకాంక్షలు తెలిపారు.

## "ప్రజా సమస్యలను పి జి ఆర్ ఎస్ లో పరిష్కరించుకోండి మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు"




తాడేపల్లిగూడెం ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+వా) కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.పట్టణంలోని వివిధ వార్డుల నుండి హాజరైన ప్రజలు డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు, పారిశుధ్యం, ఆస్తి పన్ను, ఇంటి నిర్మాణ అనుమతులు తదితర సమస్యలపై కమిషనర్ కి అర్జీలు అందజేశారు. ప్రతి ఒక్కరి నుండి అర్జీలను స్వయంగా స్వీకరించిన కమిషనర్ వారితో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే స్పందించిన కమిషనర్ సంబంధిత శాఖల అధికారులను పిలిపించి అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించి, బాధితులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికిగ్రా+వా వేదికను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ, మేనేజర్ రవి సుధాకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సీతారాం,రెవెన్యూ ఆఫీసర్ ప్రసాద్, సానిటేషన్ సూపర్వైజర్ సోమేశ్వరరావు పురపాలక అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రజక చెరువులను రక్షించుకునేందుకు రాజీలేని పోరాటం..!

- రాజానగరం టీడీపీ ఆఫీసులో రజక సోదరుల సమావేశం




కోరుకొండ, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంకోరుకొండ మండలం శ్రీరంగపట్నంలోని రజక చెరువుల రక్షణే ధ్యేయంగా రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రజక సోదరుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరంగపట్నం రజక చెరువులపై రజక కులస్తులకు ఉన్న హక్కులను కాపాడాలని, ఆక్రమణల నుండి చెరువులను విముక్తి చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. హక్కుల సాధనకై ఐక్య కార్యాచరణ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ మార్కెట్ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రజక వృత్తిదారుల జీవనోపాధికి మూలమైన చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రజక సోదరులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బూరుగుపూడి సొసైటీ చైర్మన్ కంటే నాగకేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా రజక సమస్యలు పరిష్కారం కావడం లేదని, శ్రీరంగపట్నం చెరువుల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



రజక సంఘం రాష్ట్ర నాయకులు మాతా సీతారాముదు మాట్లాడుతూ.. కుల వృత్తి పరంగా సమాజంలో అందరికి సేవలందిస్తున్న మా రజకులకు ప్రతిఒక్కరూ అండగా ఉండాలని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, మాజీ జడ్పీటీసీ మల్ల అవతారం, రజక సంఘం నాయకులు మాతా సీతారాముదు, మాతా ప్రభు, తాటికొండ రాంబాబు, మాతా వీరబాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా రజక సోదరులు కూటమి నాయకులను కోరారు.

## కపిలేశ్వరపురంలో మే ఒకటిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన

--హెలిపాడ్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ బాలాజీ, ఎస్. పి. విద్యాసాగర్ నాయుడు



మచిలీపట్నం ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : మే నెల 1 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయు నిమిత్తం జిల్లాకు వస్తున్న దృష్ట్యా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార రాజాలతో కలసి పామర్రు నియోజకవవర్గం పమిడిముక్కల మండలంలో పర్యటించారు.మండలంలోని కపిలేశ్వరపురం గ్రామ పొలాల్లో హెలిపాడు నిర్మాణం పనులు పరిశీలించారు. రేఖా చిత్రపటాన్ని పరిశీలించి స్థల నిర్ధారణ చేశారు. పక్కన ఏర్పాటు చేసే క్యాడర్ సమావేశ ప్రదేశం నుండి హెలిపాడు వరకు రహదారికి ఇరువైపులా పకడ్బందీగా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ప్రధాన రహదారి నుండి పొలం లోపలికి వచ్చేందుకు అప్రోచ్ రోడ్డు వేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ఎస్పీ శాసనసభ్యులతో కలిసిపమిడిముక్కల గ్రామంలో ప్రజా వేదిక ఏర్పాట్లు పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా చేయాలన్నారు. తదుపరి వారు గ్రామంలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు.తదనంతరం వారు మండలంలోని వీరంకి లాకులులోని ఎన్టీఆర్ కాలనీలో పింఛను లబ్ధిదారులు చాగంటిపాటి సాయి ప్రసన్న, గుర్రం జగదీశ్వరి, కట్ట సుబ్బమ్మ తదితరులతో మాట్లాడారు. వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. పింఛను సక్రమంగా అందుతుండా అని విచారించారు. ఈ పర్యటనలో కలెక్టర్ ఎస్పీ శాసనసభ్యులు వెంట రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి , ఉయ్యూరు ఇన్చార్జ్ ఆర్డిఓ, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, అగ్నిమాపక అధికారి ఏసురత్నం,సిపిడిసిఎల్ ఎస్.ఈ. రవీంద్ర బాబు, కార్మిక శాఖ డి సి ధనలక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డ్వామా పిడి శివప్రసాద్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, భూగర్భ జల శాఖ ఏడి బిందు శ్రీ, ఆర్ అండ్ బి ఇంజనీర్ బలరాం, డి ఎల్ డి ఓ రాజేష్, డి ఎల్ పి ఓ సంపత్ కుమారి, ఎన్ఐసి అధికారి ఫణి కుమార్, గుడివాడ డి.ఎస్.పి. శ్రీనివాస్ తహసిల్దార్ నవీన్, తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## గుడివాడలో ఆర్. ఆర్. ఆర్ కేంద్రానికి విశేష స్పందన

-మునిసిపల్ కమీషనర్ ఎస్. మనోహర్ గుడివాడ,



గుడిహిడ, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభించిన ఆర్ ఆర్ ఆర్ (రెడ్యూస్,, రేస్, రేసైకిల్ ) కేంద్రానికి ప్రజలు, ఉద్యోగుల నుండి విశేష స్పందన లభిస్తోంది. కేంద్రం ప్రారంభమైన నాటి నుండి పునర్వినియోగానికి అనువైన వస్తువులను పెద్ద ఎత్తున అందజేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ స్వయంగా కేంద్రానికి 15 కిలోలకు పైగా ఉపయోగించగలిగే బట్టలు, పిల్లల బొమ్మలు, టెలివిజన్‌తో పాటు పలు ఎలక్ట్రికల్ పరికరాలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు మరియు ఉద్యోగులు ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పాత బట్టలు, పుస్తకాలు, బొమ్మలు, గృహోపకరణాలు, ప్లాస్టిక్ వస్తువులు మరియు పునర్వినియోగానికి అనుకూలమైన ఇతర వస్తువులను ఆర్. ఆర్. ఆర్ కేంద్రానికి అందించాలని సూచించారు.వాడకంలో లేని ఉపయోగించదగిన వస్తువులను ఆర్.ఆర్. ఆర్ కేంద్రానికి అందించి, పునర్వినియోగం ద్వారా సమాజానికి మేలు చేయాలని కమిషనర్ గారు తెలిపారు.

## ఎన్. టి. ఆర్. స్టేడియం లో మే ఒకటి నుంచి 28 వరకు సమ్మర్ శిక్షణా తరగతులు



గుడివాడ, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ ఆధ్వర్యములో ఎన్.టి.ఆర్. స్టేడియం నందు గుడివాడ మరియు పరిసర ప్రాంతములలోని 15 సంవత్సరములలోపు బాలబాలికలకు మే ఒకటో తేదీ నుంచి మే 28వ తేదీ వరకు సమ్మర్ కొచింగ్ క్యాంప్ - 2026 ఈ క్రింది క్రీడాంశములలో శిక్షణ ఇస్తామని అన్నారు.అథ్లెటిక్స్, బాస్కెట్బాల్,శాస్త్రీయ నాట్యం (బాలికలకు మాత్రమే),చెస్,క్రికెట్, కబడ్డీ, కరాటే, ఖో-ఖో, షటిల్, స్కేటింగ్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, వెస్టన్ డాన్స్, (బాలురకు మాత్రమే) యోగా, కర్రసాము ఈ వేసవి క్రీడా శిక్షణా తరగతులలో చేరిన బాలబాలికలకు ప్రతిరోజు ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 వరకు, శాస్త్రీయ నాట్యం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు, అనుభవజ్ఞులైన కోచ్లచే శిక్షణ ఇవ్వబడును. శిక్షణానంతరం ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం డైట్ ఇవ్వబడును. శిక్షణ కాలం పూర్తయిన తరువాత సర్టిఫికెట్లు అందచేస్తారని తెలిపారు.ఈ వేసవి శిక్షణా తరగతులలో చేరగోరు బాలబాలికలు స్టేడియం ఆఫీసులో ఈనెల 27 నుంచి దరఖాస్తులు ఇస్తు న్నారని అన్నారు. పూర్తిచేసిన ధరఖాస్తు ఫారమునకు ఆధార్ జిరాక్స్ కాపి జతచేసి తల్లిదండ్రులచే సంతకం చేయించి ది.28వ తేదీ లోపు అందచేయా లన్నారు. శిక్షణా కాలం మే ఒకటవ తేదీ నుంచి మే 28వ తేదీ వరకు శిక్షణకు హాజరుకావాలన్నారు. శిక్షణాకాలంలో ఆదివారం శెలవన్నారు.. ఒక్కొక్క క్రీడాకారుడు ఒక్క ఆటకు మాత్రమే అర్హుడు. ఒక్క అప్లికేషన్ మాత్రమే పూర్తిచేసి ఇవ్వవలెను. అప్లికేషన్లు స్టేడియం ఆఫీసులో తీసుకోవాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తునుఈనెల, 28 వ తేదీలోగా స్టేడియం కార్యాలయంలో అందుచేయాలన్నారు.

## ఈనెల 30న పెడనలోని శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

-నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ

మచిలీపట్నం, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనెల 30వ తేదీ గురువారం ఉదయం తొమ్మిది గంటలకు పెడనలోని శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో ఎక్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎస్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కోల్గేట్-పల్మోలివ్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బంధన్ బ్యాంక్, ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని, 720కు పైగా వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఏప్రియల్ 30న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగావెబ్సైట్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 99664 89796 , 88977 72488 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## పర్యావరణహిత విద్యుత్ వినియోగంపై దృష్టి పెట్టండి

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-రాజేంద్రనగర్లో 45కె.వి సోలార్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే.

-సోలార్ యూనిట్ల ఏర్పాటుకు మరింత మంది ముందుకు రావాలి.




గుడివాడ ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : పర్యావరణహితమైన విద్యుత్ వినియోగంపై అవగాహనతో ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు.సోలార్ విద్యుత్ వినియోగంపై ముందుకు వచ్చే వారికి తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ మూడో లైన్ లోనీ గాయత్రి అపార్ట్మెంట్స్ పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా ఏర్పాటుచేసిన 45 కె.వి సోలార్ ప్యానల్స్ ను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం ప్రారంభించారు.అనంతరం సోలార్ ప్యానల్స్ ఏర్పాటు వల్ల నివాసితులకు కలిగే ప్రయోజనాలను, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడలో ఇది మంచి పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్న ఇతర అపార్ట్మెంట్ నివాసితులు కూడా ఇంత మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, విద్యుత్ ఆదా చేయాలనే విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ హయాంలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తమైందని విమర్శించారు.రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఆంధ్రప్రదేశ్ ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చిన ఘనత చంద్రబాబుదేనని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.సంప్రదాయ విద్యుత్ స్థానంలో పర్యావరణహితమైన సోలార్ వినియోగం పెరగాలని, అందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం సూర్యఘర్' పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రెండు కిలోవాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం భారీగా సబ్సిడీలు అందిస్తోందని, గ్రిడ్ అనుసంధానం ద్వారా ప్రజలు ఆదాయం కూడా పొందే అవకాశం ఉందని ఆయన వివరించారు. మార్పులకు అనుగుణంగా



అడుగులు వేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.గుడివాడలో ఇప్పటివరకు 500 ఇల్లు పీఎం సూర్య ఘర్ లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపిన ఎమ్మెల్యే రాము, ఐక్యంగా ముందుకు వచ్చే వారికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో జాతీయ బ్యాంకులు కేలం 50 పైసల వడ్డీతో రుణాలు ఇస్తున్నాయనీ పేర్కొన్న అపార్ట్మెంట్ నివాసితులు అంత భారీ స్థాయిలో సోలార్ ఎనర్జీ ఏర్పాటుకు మాపై ఎటువంటి అదనపు భారం పడలేదని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,విద్యుత్ శాఖ డి.ఇ.బాబి రాజు, ఏ. ఇ. లు బ్రహ్మానందరావు, ఉషా, అపార్ట్మెంట్ కమిటీ పెద్దలు దొండపాటి ప్రభాకర్ రావు, తిపురనేని కోటేశవరావు, ఉప్పాల ప్రతిత్ బాబు, వెంకట సుబ్బారావు, అన్నే మురళి,తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా క్షితిజ్ ఆదిత్య శర్మ బాధ్యతలు స్వీకారం..!



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : అసిస్టెంట్ కలెక్టర్‌గా శ్రీ క్షితిజ్ ఆదిత్య శర్మ సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని మర్యాద పూర్వకంగా కలిసి విధులకు రిపోర్ట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు జవాబుదారితనం, పారదర్శకతతో కూడిన విధానంలో సేవలు అందించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలు -- 2027ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా పరిపాలనలో సమన్వయంతో పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మరియు ఇతర అధికారులు క్షితిజ్ ఆదిత్య శర్మకు అభినందనలు తెలిపారు. - అసిస్టెంట్ కలెక్టర్ -- క్షితిజ్ ఆదిత్య శర్మ వివరాలు - క్షితిజ్ ఆదిత్య శర్మ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో జన్మించి పెరిగారు. ఆయన కుటుంబంలో నలుగురు సభ్యులు ఉండగా, తండ్రి రిటైర్డ్ అడ్వకేట్, తల్లి గృహిణి. పెద్ద అన్నయ్య కూడా న్యాయవాది వృత్తిలో ఉన్నారన్నారు.హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా నుంచి బి.ఏ.ఎల్.ఎల్.బి పట్టా పొందారు. 2024లో నిర్వహించిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో 58వ ర్యాంకు సాధించారు. ఐఏఎస్‌లో చేరకముందు ముంబైలో సుమారు 2.5 సంవత్సరాలు కార్పొరేట్ లాయర్‌గా పనిచేశారు. అలాగే 2024 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఇన్‌కమ్ ట్యాక్స్)లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ (ట్రైనీ)గా కూడా సేవలందించారు.ముస్సోరీలోని లాల్ బహాదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బీఎస్ఎన్ఏఏ)లో సుమారు 8 నెలలపాటు ఫౌండేషన్ కోర్స్ మరియు ఫేజ్-1 ప్రొఫెషనల్ ట్రైనింగ్ పూర్తి చేశారు.

## 'కంబాల' ఆధ్వర్యంలో సీతానగరం, కోరుకొండ దేవుడు కోనేరు వద్ద మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు..!



కోరుకొండ, ఏప్రిల్ 28 (జర్నలిస్ట్ ఫైల్) : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం, కోరుకొండ గ్రామాలలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మజ్జిగ, త్రాగునీటి చలివేద్రాలు ఏర్పాటు చేసారు. సీతానగరం ప్రధాన రహదారిలో, అలాగే కోరుకొండ నుంచి శ్రీరంగపట్నం వెళ్లే రహదారిలోని దేవుడు కోనేరు వద్ద ఏర్పాటు చేసిన, మజ్జిగ, త్రాగ నీటి చలివేద్రాలను రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు సోమవారం ప్రారంభించి, వాహనదారులు, ప్రజలకు మజ్జిగ, త్రాగు నీటిని పంపిణీ చేశారు. ప్రస్తుతం వేసవికాలం కావడం, ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం, గోకవరం, కోరుకొండ, సీతానగరం ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కంబాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు నాగరమేష్, వీరాంజలి, పెరుగు శ్రీనివాస్, సత్యం రామకృష్ణ, సలాది వాసు, మట్టా శ్రీను, సీహెచ్ వెంకటలక్ష్మి, కరోతి లక్ష్మీ, యడ్లపల్లి శ్రీను, పలకం శెట్టి శ్రీను, నందూరి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు..

## ఇంధన అధికారులతో జెసి భేటీ



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** హెచ్.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్, బి.పి.సి.ఎల్ కంపెనీల అధికారులతో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మంగళవారం భేటీ అయ్యారు. కొండపల్లి ఇంధన నిల్వల ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఇంధన నిల్వలు అందుబాటు పరిస్థితి ఆరా తీసారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంధన నిల్వలు సరిపడా ఉన్నాయని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకావద్దని కోరారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా. షేక్ సలీం భాషా, ఇంధన కంపెనీల అధికారులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో ఎల్ఓసి చెక్కుల పంపిణీ



- మంత్రి నారా లోకేష్ చొరవతో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):** మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో ఎల్ఓసి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పంపిణీ చేశారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ఈ సహాయం అందించబడినట్లు ఆయన తెలిపారు. మంగళవారం గ్రామంలో పెన్నాద నాగలక్ష్మి కి రూ 2,73,358/-విలువైన చెక్కును అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలబడటమే మా లక్ష్యం. మంత్రి నారా లోకేష్‌లి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను గుర్తించి, తక్షణ సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఎల్ఓసి ద్వారా ఇలాంటి సహాయం అందించడం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది,” అని పేర్కొన్నారు. అదే విధంగా, “పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. అవసరమైన వారికి ఇలాంటి సహాయం నిరంతరం కొనసాగుతుంది,” అని వారు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు అవసరమైన సమయంలో సహాయం అందించినందుకు లిమంత్రి నారా లోకేష్‌కులి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యేళ్ళ శివరామయ్య,మాదల రమేష్, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారికి మఠం మహా ప్రసాదం అందించిన వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన యాజమాన్యం



- ప్రసాదాన్ని అందించిన పూజారికి ఘన సన్మానం

**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్)** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాల్లో భాగంగా చివరిరోజైనా మంగళవారం మహాప్రసాదశీ తో ఉత్సవాలు ముగిసాయి. చివరి రోజైన మహా ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడం జరుగుతుంది. అలాగే ఈరోజు స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు అయ్యపు సురేష్ బాబుకు మఠం మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆదేశాల మేరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానానికి మహా నైవేద్యం అందజేయడం జరిగింది. దీనికి ప్రతిగా అయ్యపు సురేష్ బాబు, బ్రహ్మంగారిమఠం దేవస్థానం నుంచి ప్రతినిధిగా పంపిన పూజారి ప్రసాద్ కు ఘనంగా సన్మానించడం జరిగింది. మహా ప్రసాదాన్ని అందించిన మఠాధిపతి గారికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు. పై కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ అమరావతి బ్రహ్మం,ఉపాధ్యక్షులు సుంకు చిన్న సిద్దయ్య,బింగి సుధాకర్ మునగనూరి వెంకటేశ్వర్లు సుంకు నాగేశ్వరరావు,సుంకు పెద్ద సిద్దయ్య,సుంకు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల స్వీకరణకు త్వరలోనే మొబైల్ యాప్ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

- గంజాయి, గృహ వేధింపులు, రోడ్లు-డ్రైన్ల సమస్యలపై ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఫిర్యాదు చేసిన మహిళలు
- పీ.ఏ గా ట్రాన్స్ జెండర్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపిన ట్రాన్స్ జెండర్లు
- శ్రీనివాసరావు పేటలో చీటీల పేరుతో తమను మోసం చేశారని, తమకు న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కలిసిన మహిళలు
- వెంటనే చర్యలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశాలు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే & టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గళ్ళా మాధవి మంగళవారం మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళల నుండి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇటీవల టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా నియమితులైన గళ్ళా మాధవిని మిర్చి యార్డు చైర్మన్ కుర్రా అప్పారావు, రాష్ట్ర రజక సంఘం నాయకులు ప్రత్యేకంగా సత్కరించారు. అదేవిధంగా ట్రాన్స్‌జెండర్ వర్షిణిని పీఏగా నియమించినందుకు ట్రాన్స్‌జెండర్ సంఘాల నాయకులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

**ఈ మహిళా గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలు**

గుంటూరు నగరానికి చెందిన మార్తమ్మ జీజీహెచ్‌లో సెక్యూరిటీ ఉద్యోగం కల్పించాలని కోరగా, పొన్నగంటి కోటేశ్వరరావు తనకు వినికిడి సమస్య ఉందని హియరింగ్ ఎయిడ్ అందించాలని విజ్ఞప్తి చేశారు. వీఐపీ రోడ్డుకు చెందిన పరిమళ అనే మహిళ తమ ఇంటి ఎదుట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా తమ కుటుంబాన్ని, ముఖ్యంగా తన కుమార్తెను వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

పట్టాభిపురంకు చెందిన కొండవీటి శ్రీనివాసరావు తన షాపులో కంప్యూటర్లు చోరీకి గురయ్యాయని న్యాయం చేయాలని కోరగా, కృష్ణదేవరాయ నగర్ మహిళలు తమ ప్రాంతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కోరిటెపాడుకు చెందిన జీ.గోపినాథ్ తమకు ఫ్లాట్ కేటాయించాలని విజ్ఞప్తి చేయగా, జీ.వెంకాయమ్మ తన భర్త అనారోగ్యంతో కాళ్లు తొలగించాల్సి వచ్చిందని, పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

రాజేంద్రనగర్‌కు చెందిన ఓ మహిళ ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేయగా, శ్రీనివాసరావుపేటకు చెందిన పలువురు మహిళలు గొర్రెల లీలావతి పేరుతో చిట్టీల మోసానికి గురయ్యామని ఫిర్యాదు చేశారు.

అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ మహిళల నుంచి ప్రధానంగా గంజాయి విక్రయాలు, గృహ వేధింపులు, భర్తల హరాస్మెంట్, రోడ్లు--డ్రైన్లు, మంచినీటి సమస్యలు ఎక్కువగా తమ దృష్టికి వస్తున్నాయని, గృహ వేధింపుల సమస్యలపై వెంటనే మహిళా పోలీస్ స్టేషన్‌కు బాధితులను పంపించి కౌన్సెలింగ్ ఇప్పించే చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గంజాయి నియంత్రణ కోసం ఇప్పటికే డ్రైవ్ నిర్వహించినప్పటికీ కొన్ని శివారు ప్రాంతాల్లో ఇంకా సమస్య కొనసాగుతోందని, అక్కడ నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో నీటి సమస్యలు, రోడ్లు లేకపోవడం వంటి సమస్యలు పరిష్కారమయ్యాయని చెప్పేందుకు మహిళలు తిరిగి రావడం సంతోషకరమన్నారు.

ఉపాధి కోసం వచ్చిన మహిళలకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని, ఇల్లు లేని మహిళలకు టిడ్కో ఇళ్లలో అవకాశం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి మంగళవారం మహిళా గ్రీవెన్స్ ద్వారా మహిళలు తమ సమస్యలను నేరుగా తెలియజేస్తుండగా, వాటి పరిష్కారం కోసం పశ్చిమ కార్యాలయం నిరంతరం పనిచేస్తోందన్నారు.

రానున్న నెలలలో మహిళలు తమ సమస్యలను ఆన్లైన్‌లో నమోదు చేసుకునేలా ప్రత్యేక యాప్ తీసుకురావాలని యోచిస్తున్నామని వెల్లడించారు. పశ్చిమ నియోజకవర్గాన్ని సమస్యల రహితంగా అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సంక్షేమ పథకాలను ఎటువంటి వివక్ష లేకుండా అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

ఇటీవల ట్రాన్స్ ఉమెన్‌కు ఉద్యోగం కల్పించిన నేపథ్యంలో ట్రాన్స్‌జెండర్ సంఘాల నాయకులు స్వయంగా వచ్చి అభినందించడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ఉద్యోగ సంఘాల నాయకులు కూడా తమ సమస్యలతో గ్రీవెన్స్‌కు రావడం జరుగుతోందని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైన్లు పూర్తి కాలేదనే సమస్యలు పునరావృతమవుతున్నాయని, గత ఆరు నెలలుగా బిల్లుల చెల్లింపులు, కాంట్రాక్టర్ల సమస్యలు, రీ-టెండర్ల కారణంగా జీఎంసీలో కొంత ఆలస్యం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం కమిషనర్ ఆధ్వర్యంలో ప్రాధాన్యత ఆధారంగా పనులను దశలవారీగా పూర్తి చేసే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

కొంతమంది కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేయడం జరిగిందని, కొత్త టెండర్లు పిలవాల్సి రావడంతో పనుల్లో ఆలస్యం జరిగిందన్నారు. అయితే ప్రజల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి ఎక్కువ శాతం సమస్యలకు వెంటనే పరిష్కారం అందిస్తున్నామని తెలిపారు.

# చంద్రబాబుకు మద్దతుగా గిరిజనులు

- అమరావతి లో గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం
- అమరావతి రైతులకు ఘన సన్మానం



**తుళ్ళూరు ( జర్నలిస్ట్ ఫైల్ ):** తుళ్ళూరు మండలం మందడం సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కనే గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజనుల ఆత్మీయ సమావేశం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనులు చంద్రబాబుకు మద్దతుగా ఉన్నారని అన్నారు. రాజధాని అమరావతి కావాలని గిరిజనులు కొరుకున్నారని ,అ ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు నేరవేర్చారని అన్నారు. . టిడిపి జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గా నారా లోకేష్ ను నియామించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అమరావతి ఐక్య కార్యచరణ సమితి నాయకులు పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రనలుమూలల నుండి గిరిజనులు రాజధాని అమరావతి లో గిరిజనుల సమ్మేళనం నిర్వహించటం అభినందనీయం అన్నారు. అమరావతికి మద్దతుగా గిరిజనులు నిలవటం పట్ల వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

టిడిపి జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గా నారా లోకేష్ నియమితులు కావటం గిరిజన వర్గాలలో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు.

బుధవారం నారా లోకేష్ ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా అభినందనలు తెలుపుతూ గిరిజన నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన 100 మంది రైతులుకు గిరిజన సంఘ నాయకులు, శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. అమరావతి దళిత జెఎసి నాయకురాలు అంకం సువర్ణకుమారి, బండ్లమూడి ప్రియాంక, గిరిజన సలహామండలి సభ్యులు సోమ్లా నాయక్, రావులు కొండలు, గిరిజన కోఅపరేటివ్ సొసైటీ సభ్యులు భీమ్లా నాయక్, నాగరాజు, నలగొండ్ల శ్రీనివాస్, రాష్ట్ర గిరిజన ఆత్మీయ సమావేశ నిర్వాహకులు తోకల నాగభూషణం, దేవరకొండ శంకరరావు, మేడా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చరిత్రలో సువర్ణ అధ్యాయం : చీఫ్ విప్ జీవీ

- విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్న నారా లోకేష్
- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధన



**వినుకొండ ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, విద్యాపరంగా అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. వినుకొండ పట్టణం, అరుంధతి కాలనీ లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఎస్టీ హాస్టల్ భవనాన్ని పరిశీలించిన ఆయన, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థ గూగుల్, విశాఖపట్నంలో తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ అంశమని ఆయన కొనియాడారు. ఇది కేవలం ఒక పెట్టుబడి మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక గొప్ప మలుపు అని, దీని ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలోనే పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ నెంబర్ 1 స్థానంలో నిలవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ హయాంలో రూ. 9.70 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుని మోసం చేశారని ధ్వజమెత్తారు. 2022 నాటికే పూర్తి కావాల్సిన ఎస్టీ గురుకుల పాఠశాలలను బిల్లులు చెల్లించకుండా మధ్యలోనే వదిలేశారని, ఇప్పుడు తమ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తోందని చెప్పారు. వినుకొండలో బీసీ విద్యార్థుల కోసం రూ. 35 కోట్ల భారీ వ్యయంతో నిర్మించబోయే గురుకుల భవనం విద్యా విప్లవంలో మరో మైలురాయి కానుందని తెలిపారు. గతంలో ‘జాబ్ క్యాలెండర్’ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని జీవీ ఆంజనేయులు వివరించారు. ‘తల్లికి వందనం’ పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఒక్కొక్కరికి రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఇది పేద కుటుంబాలకు కొండంత అండ అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించేందుకు ప్రతి నెలా మూడవ శనివారం ‘నో బ్యాగ్ డే’ నిర్వహిస్తూ, క్రీడలను ప్రోత్సహించేందుకు గేమ్స్ కిట్స్ అందిస్తున్నామని చెప్పారు. మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించడం ద్వారా పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తున్నామన్నారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆమె పేరు మీద మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో అధికారులు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాయితీతో పన్ను చెల్లింపుకు 2 రోజులే గడువు



- కమిషనర్ మయూర్ అశోక్ వెల్లడి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026-27) సంబంధించిన ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి పన్నుపై 5 శాతం, బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ పొందేందుకు 2 రోజులే గడువు ఉందని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కె. మయూర్ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి ప్రకటించిన 5 శాతం రాయితీని నగర ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారని, రాయితీ గడువు ఈ నెలాఖరు వరకే ఉందన్నారు. ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్నుబకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని కూడా ఈ నెలాఖరులోపు చెల్లించి పొందవచ్చని తెలిపారు. నగరంలోని ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు. పన్ను చెల్లింపుదారులకు వీలుగా పన్ను సేకరణ క్యాష్ కౌంటర్లు ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వివిఐటి అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్ ):** వివిఐటి విశ్వవిద్యాలయంలోని కంప్యూలర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆత్మకూరి విష్ణు వర్ధన్ “కంప్యూటర్ విజన్” పై చేసిన పరిశోధనలకు గాను జేఎన్టీయూ హైదరాబాద్ నుండి డాక్టరేట్ పట్టా పొందినట్లు విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. వివిఐటి విశ్వవిద్యాలయంకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ విష్ణువర్షన్ ఇమేజ్ మరియు వీడియోలలో ఉన్న అక్షరాలను లేదా పదాలను గుర్తించి వాటిని డిజిటల్ టెక్ట్స్ గా మార్చే ప్రక్రియపై చేసిన పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ డా॥ ఎమ్. ధనలక్ష్మి పర్యవేక్షణలో అందించడం ద్వారా ఈ డాక్టరేట్ పొందినట్లుగా తెలిపారు. అనంతరం విష్ణువర్ధన్ ను ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ప్రొ కొడాలి రాంబాబు. ప్రొ-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, రిజిస్ట్రార్ డా వై. మల్లికార్జున రెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డా కె. గిరిబాబు, సి.ఎస్.ఈ విభాగాధిపతి వి. రామచంద్రన్ అభినందించారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగర శివారు చౌడవరం సమీపంలో జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అద్దంకి ప్రసాద్ మూర్తి(64) మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... చౌడవరం లలిత పీఠం లో నివాసం ఉండే ఇతను మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై దత్తపీఠం వైపు నుంచి సర్వీస్ రోడ్డులో పీఠం వైపు వస్తున్నారు. మార్గ మధ్యలో ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం వేగం అదుపుతప్పి ప్రసాద్ ను ఢీకొంది. బైక్వే వేగం అదుపు తప్పడంతో అతను రోడ్డుపై పడిపోవటం... అదే సమయంలో వేగంగా వస్తున్న లారీ అతనిపైగా దూసుకుపోయింది. ప్రమాదంలో ప్రసాద్ అక్కడే చనిపోయాడు. ప్రమాదంలో మృతుని పొట్ట భాగం నుజ్జయింది. ఇతనికి భార్య ఇద్దరు సంతానం ఉన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నల్లపాడు పోలీసులు తెలిపారు. ప్రసాద్ మరణ వార్తతో లలితా పీఠంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పీఠంలో ఏ కార్యక్రమం జరిగినా ఇతను చురుగ్గా పాల్గొనేవారని పీఠం సభ్యులు తెలిపారు.

# వెస్ట్ బైపాస్‌పై భద్రతా చర్యల పరిశీలన

- రోడ్డు ప్రమాదాల నివారణకు కీలక సూచనలు
- ఎన్‌హెచ్, సిఆర్డిఏ అధికారులతో కలిసి పరిశీలించిన గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్):** అమరావతి రాజధాని ప్రాంతంలోని వెస్ట్ బైపాస్‌పై పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చేపడుతున్న భద్రతా చర్యలను గుంటూరు జిల్లా ఎస్పీ పరిశీలించి పలు కీలక సూచనలు చేశారు. కాజా టోల్ ప్లాజా నుంచి వెంకటపాలెం టోల్ ప్లాజా వరకు ఉన్న వెస్ట్ బైపాస్‌ను పోలీస్, నేషనల్ హైవే అధికారులు, ఆర్ అండ్ బి, సిఆర్డిఏ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.

**ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలపై సమీక్ష**

కొత్తగా నిర్మించిన వెస్ట్ బైపాస్‌పై కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, రాంగ్ రూట్ ప్రయాణాలు, ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వాటి మూల కారణాలను అధికారులు పరిశీలించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి, రోడ్డు డైవర్షన్లు, ప్రమాద సూచిక చిహ్నాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఎక్కడెక్కడ ట్రాఫిక్ ఒత్తిడి పెరుగుతోందో, ఎక్కడ స్పీడ్ బ్రేకర్లు అవసరమో, ఎక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలో గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. రాబోయే రోజుల్లో వాహనదారుల భద్రతకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు.

**డబుల్ టోల్ సమస్య పరిష్కారానికి చర్యలు**

కాజా, వెంకటపాలెం టోల్ ప్లాజాల వద్ద తక్కువ దూరంలోనే రెండు చోట్ల టోల్ చెల్లించాల్సి రావడం వల్ల వాహనదారుల్లో అసంతృప్తి నెలకొందని ఎస్పీ పేర్కొన్నారు. కొందరు డబుల్ టోల్‌ను తప్పించుకోవడానికి రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ అంశంపై చర్యలు కొనసాగుతున్నాయని, త్వరలో పరిష్కార చర్యలు చేపడతామని చెప్పారు.

**మురుగన్ హోటల్ వద్ద కొత్త మార్గం**

మురుగన్ హోటల్ సమీపంలో సరైన డైవర్షన్ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణకు కొత్త మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇది అమల్లోకి వస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందన్నారు.

**మంగళగిరి-తాడేపల్లి ప్రాంతానికి అదనపు ఎగ్జిట్**

ప్రస్తుతం ఉన్న డైవర్షన్‌కు అదనంగా మరో నిష్క్రమణ (ఎగ్జిట్) ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వచ్చే నెలరోజుల్లో ఈ పనులు పూర్తయ్యే అవకాశముందని, దాంతో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు.

**మరిన్ని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు**

డైవర్షన్‌లకు ముందుగానే హెచ్చరిక బోర్డులు, డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే కొంత మేర ఏర్పాటు చేసిన బోర్డులకు తోడు మరిన్ని బోర్డులు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

**వాహనదారుల భద్రతే ప్రధాన లక్ష్యం**

అన్ని శాఖల సమన్వయంతో వెస్ట్ బైపాస్‌పై సురక్షిత ప్రయాణానికి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మౌలిక వసతులు, ట్రాఫిక్ నిర్వహణలో మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బీ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, తుళ్లూరు సీఐ శ్రీనివాసరావు, మంగళగిరి రూరల్ సీఐ ఏవీ బ్రహ్మం, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## గూగుల్ అడుగుతో ఆంధ్రప్రదేశ్ దిశ మారింది



- యువతకు 2 లక్షల ఉద్యోగాలు
- మన్నవ వెల్లడి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ప్రపంచ స్థాయి సంస్థ గూగుల్ డేటా సెంటర్ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం ఆంధ్రప్రదేశ్కు గర్వకారణంగా ఉందని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. మంగళవారం విశాఖపట్నంలో జరిగిన గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్నంలోని తర్లువాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ డేటా సెంటర్ కి శంకుస్థాపన చేయడం ఎంతో హర్షించదగ్గ పరిణామం అన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి, నాయకత్వం వల్లే రూ. 1.35 కోట్ల భారీ పెట్టుబడితో గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ సాధ్యమైందని చెప్పారు. సుమారు 2 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో ఐటీ మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో కీలకమైందని చెప్పారు. పెట్టుబడులు ఆకర్షిస్తూ, యువతకు అవకాశాలు సృష్టించే దిశగా లోకేష్ కృషికి ఫలితం దక్కిందన్నారు.. విశాఖపట్నం గ్లోబల్ టెక్ హబ్గా ఎదగడానికి ఇది కీలక అడుగు అని మన్నవ పేర్కొన్నారు.

## డిప్యూటీ స్పీకర్ వ్యాఖ్యలను ఖండించిన ఏపీ జేఏసీ అమరావతి

**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్):** బాపట్ల జిల్లా కలెక్టర్ను కించపరిచేలా, అవమానించేలా, వ్యంగ్యంగా మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో డిప్యూటీ స్పీకర్ వంటి బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి మీడియాతో మాట్లాడేటప్పుడు మరింత సంయమనం పాటించాలని జేఏసీ నేతలు సూచించారు. షెడ్యూల్ కాస్ట్ సర్టిఫికేట్ రద్దు అంశంపై బాపట్ల జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ను ఏకవచనంతో సంబోధిస్తూ, కులాల ప్రస్తావన తీసుకువస్తూ వ్యంగ్యంగా మాట్లాడటం సమంజసం కాదని పేర్కొన్నారు.

కలెక్టర్ తప్పు చేశారని భావించినట్లయితే ప్రభుత్వానికి నేరుగా ఫిర్యాదు చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రజలకు ప్రభుత్వ ప్రతినిధిగా ఉంటారని, అలాంటి అధికారిని ప్రజల్లో చులకన చేసేలా మాట్లాడటం బాధాకరమని అభిప్రాయపడ్డారు.

అధికారులను బహిరంగంగా అవమానించేలా, కించపరిచేలా ఉన్న ఇటువంటి వ్యాఖ్యలను ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు, కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కృష్ణాజిల్లా డిఎం అండ్ హెచ్ఓ కలిసిన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘ నేత దేవరపల్లి



**మచిలీపట్నం (జర్నలిస్ట్ ఫైల్):** కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి. యుగంధర్ ను ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్బాబు మంగళవారం మచిలీపట్నం లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సురేష్ బాబు డిఎం హెచ్ఓ తో పలు అంశాలపై మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్రాలలో సదుపాయాలు, సమస్యలు తోపాటు స్టాఫ్ నర్స్ ల సమస్యలపై మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉండేలా చూడాలని,స్టాప్ నర్సులకు సెలవులు మంజూరు అంశంలో నిబంధనలు అనుసరించి సెలవులు ప్రతిఒక్కరూ వినియోగించుకొనే అవకాశం కల్పించాలని సురేష్ బాబు కోరారు. సురేష్ బాబు వినతులకు డిఎంహెచ్ఓ యుగంధర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నేతలు మద్దాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి గోడపత్రిక ఆవిష్కరణ



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఏప్రిల్ 29, 30 తేదీల్లో కడపలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న చెక్కభజన, కోలాటం కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరు తిరుపతిరావు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పనతల సురేష్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలను బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కడపలో జరగనున్న చెక్కభజన, కోలాటం వేడుకలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ ధారా అంబేద్కర్ మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి వేడుకలను నెలరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కడపలో జరిగే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంతేటి బ్రహ్మయ్య, జోనల్ ఇన్చార్జి మేకల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టుపల్లి అబ్రహం, జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కారు దిగి వచ్చి.. కన్నీరు తుడిచి..సత్యవేణి కష్టానికి చలనం

- మంత్రి దుర్గేష్ హామీతో ఆనందం
- దివ్యాంగురాలు సత్యవేణి ఆవేదనకు చలించిన మంత్రి దుర్గేష్
- తన నివాసం వద్ద కదులుతున్న కారు దిగి వచ్చి బాధితురాలి "నీకు నేనున్నానంటూ"భరోసా..
- మంత్రి మాటతో సత్యవేణి కళ్లలో ఆనంద బాష్పాలు!
- తనను నమ్మి వచ్చిన వారికి న్యాయం చేస్తున్న మంత్రి కందుల దుర్గేష్
- నువ్వు ఒంటరివి కాదు.. ప్రభుత్వం నీకు అండగా ఉంటుంది - సత్యవేణితో మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, (జర్నలిస్ట్ ఫైల్):** కష్టాల్లో ఉన్న సామాన్యుడికి పాలకుడు అండగా నిలిస్తే ఆ ధైర్యమే కొండంత అండ అవుతుంది. రాజమహేంద్రవరంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నేడు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. జననేత కదిలి వస్తే కన్నీటి కష్టానికి కాలం చెల్లుతుందని ధవళేశ్వరానికి చెందిన కోలాటి సత్యవేణి విషయంలో మరోసారి నిరూపితమైంది. తన కష్టాన్ని చెప్పుకోవడానికి వచ్చిన ఒక దివ్యాంగురాలి పట్ల రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ చూపిన మానవత్వం అందరినీ కదిలించింది. వివరాల్లోకి వెళ్తే రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం ధవళేశ్వరం పెన్నేటి వారి వీధికి చెందిన కోలాటి సత్యవేణి (46) అనే దివ్యాంగురాలు 90 శాతం వికలాంగత్వం కలిగి ఉంది. దివ్యాంగుల కోటాలో ప్రస్తుతం వస్తున్న రూ. 6,000 పెన్షన్ తన వైద్య ఖర్చులకు, కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోవడం లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల కోటాలో తనకు రావాల్సిన రూ. 15,000 పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ తన వృద్ధ తల్లితో కలిసి రాజమహేంద్రవరంలోని మంత్రి దుర్గేష్ నివాసానికి చేరుకుంది. ఎండను సైతం లెక్కచేయక మంత్రి ఇంటి ముందు వేచి ఉన్న సత్యవేణిని చూడగానే మంత్రి కందుల దుర్గేష్ తన కారు దిగి నేరుగా ఆమె వద్దకు వెళ్లారు. మెడికల్ ఆఫీసర్ ధృవీకరించిన పత్రాలను పరిశీలించి, ఆమె దీనస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా అధికారుల చుట్టూ తిరిగినా "ప్రాసెస్ లో ఉంది" అనే సమాధానమే తప్ప న్యాయం జరగలేదని సత్యవేణి ఆవేదన వ్యక్తం చేసింది. ఏ ఆధారం లేని తనకు దేవుడిలా మీరే న్యాయం చేయాలని వేడుకుంది. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి దుర్గేష్.. తన వ్యక్తిగత సిబ్బందిని పిలిచి ఆమె వివరాలన్నీ సేకరించాలని ఆదేశించారు. త్వరలో మంజూరు చేయబోయే కొత్త పెన్షన్ల జాబితాలో సత్యవేణి పేరును చేర్చి ఆమెకు అందాల్సిన రూ. 15,000 పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. "విభిన్న ప్రతిభావంతులు సమాజానికి స్ఫూర్తిప్రదాతలు.. మీ కుటుంబానికి నేను అండగా ఉంటాను" అని ఆయన భరోసా ఇవ్వడంతో సత్యవేణి కళ్లు ఆనందంతో చెమ్మగిల్లాయి. తమ కష్టాన్ని గుర్తించి, ఒక అన్నలా అండగా నిలిచిన మంత్రి దుర్గేష్కు కృతజ్ఞతలు తెలుపుతూ సత్యవేణి ఆనందంగా ఇంటికి తిరుగు ప్రయాణమైంది.

## భరోసా ఇస్తున్నాం.. భయపడకండి : ఎమ్మెల్యే నసీర్

- మోతీలా నగర్ నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వం
- శాశ్వత ఇళ్ల కేటాయింపునకు చర్యలు తీసుకుంటాం
- అప్పటి వరకు ఏ కష్టమొచ్చినా తోడుంటాం
- నిర్వాసితులకు ఆర్థిక సాయం అందజేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరంలోని మూడు వంతెనలను నాలుగు వంతెనలుగా మార్చేందుకు రైల్వే అధికారులు తీసుకున్న నిర్ణయంలో భాగంగానే మోతీలాల్ నగర్ వాసుల ఇళ్లు ఖాళీ చేయించామని, వారందరికీ భరోసా ఇస్తున్నానని, భయపడాల్సిన అవసరం లేదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మోతిలాల్ నిర్వాసితులకు ముందుగా చెప్పిన విధంగా ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున స్థానిక తూర్పు కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మోతిలాల్ నగర వాసులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోనని స్పష్టం చేశారు. రైల్వే అధికారులు డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు తీసుకునే క్రమంలో ముందుగానే వారితో మాట్లాడి ఇళ్ల కూల్చివేతను నిలిపివేశామని గుర్తు చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో, అభివృద్ధిలో భాగంగానే అధికారులు ముందడుగు వేశారన్నారు. ఇళ్లు ఖాళీ చేయించక ముందే చోడవరంలో 106 కుటుంబాలకు నివాసం కల్పించామని తెలిపారు. మోతిలాల్ నగరవాసుల్లో ఎక్కువ మంది కూలీలు కావడంతో తమకు ప్రయాణ ఖర్చులు భారంగా మారతాయనే ఉద్దేశంతో ప్రాంతానికి వెళ్లలేదన్నారు. ఈ క్రమంలో స్థానికంగానే అద్దెలకు నివాసాలు ఉంటున్నారని, వారందరికీ తాము అండగా నిలుస్తామని తెలిపారు. ఇదే సమయంలో కొర్నెపాడు ప్రాంతంలో వారికి కేటాయించిన ప్లాట్లలో ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అవకాశం ఉన్నంత వరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరో ప్రాంతంలోనైనా ఇళ్ల సముదాయానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. మోతిలాల్ నగర వాసులంతా తమ కుటుంబ సభ్యులతో సమానమని, వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా కూటమి నాయకులంతా వెంట నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు

## వీఐటీఈఈ-2026 : వీఐటీ-ఏపీలో బీటెక్ ప్రవేశ పరీక్షలు



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యార్థులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసే వీఐటీఈఈ-2026 (VIT Engineering Entrance Examination) ప్రవేశ పరీక్షలు సోమవారం నుంచి వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం, అమరావతిలో ప్రారంభమయ్యాయి. కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహిస్తున్న ఈ పరీక్షల ద్వారా వెల్లూరు, చెన్నై, అమరావతి, భోపాల్లోని వీఐటీ క్యాంపస్లలో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

ఈ సందర్భంగా వీఐటీ-ఏపీ వైస్ చాన్సలర్ డాక్టర్ పి. అరుళ్మొళివర్మన్ మాట్లాడుతూ, మే 3 వరకు దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో పరీక్షలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది భారతదేశంలోని 129 నగరాల్లో 212 కేంద్రాల నుంచి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. అంతేకాకుండా సింగపూర్, ఖతార్, మస్కట్, దుబాయ్, కువైట్, అల్ మనామా, అబుదాబి, మలేషియా, షార్జా వంటి 9 అంతర్జాతీయ కేంద్రాల్లో కూడా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

పరీక్షా ఫలితాలను మే రెండో వారంలో ప్రకటించే అవకాశం ఉందని, అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ Vellore Institute of Technology ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర మాట్లాడుతూ, వీఐటీఈఈతో పాటు రీసెర్చ్, ఎం.టెక్, లా, ఎంబీఏ ప్రవేశ పరీక్షలు కూడా ఏప్రిల్ 28 మరియు మే 3 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీఐటీఈఈ ప్రతి సంవత్సరం భారీ సంఖ్యలో విద్యార్థులను ఆకర్షిస్తోందని, అకాడమిక్ ప్రతిభకు ప్రతీకగా నిలుస్తూ భవిష్యత్ ఇంజినీర్లను తీర్చిదిద్దడంలో వీఐటీ తన కట్టుబాటును చాటుతోందని పేర్కొన్నారు.

విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలకు హాజరయ్యేలా విజయవాడ, గుంటూరు వంటి సమీప నగరాల నుంచి ప్రత్యేక రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు విశ్వవిద్యాలయం తెలిపింది.

డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిషన్స్) డాక్టర్ జాన్ ప్రదీప్ మాట్లాడుతూ, 1.5 లక్షల వరకు ర్యాంకులు సాధించిన అభ్యర్థులు మే--జూన్ 2026లో నిర్వహించే ఆన్లైన్ కౌన్సెలింగ్లో పాల్గొనే అర్హత పొందుతారని తెలిపారు.

## గుంటూరు నగరానికి హరిత శోభ తీసుకువద్దాం



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరానికి హరిత శోభ -- మోడల్ రోడ్లుగా ప్రధాన రహదారుల అభివృద్ధి గుంటూరు నగరాన్ని పచ్చదనంతో నింపి, పర్యావరణహితంగా మరియు సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్లో ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ (ఏపీయూజీడబీసీ) మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.శ్రీనివాస్ బృందంతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై, నగరంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి మరియు పార్కుల ఆధునీకరణపై ఏపీయూజీడబీసీ ప్రతినిధులు సమర్పించిన వివిధ ప్రతిపాదనలను సుదీర్ఘంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరానికి కొత్త రూపునిచ్చేలా తొలి విడతలో భాగంగా కాకాని రోడ్, పొన్నూరు రోడ్, అమరావతి రోడ్ మరియు విఐపి రోడ్లను మోడల్ రహదారులుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోనున్నామన్నారు. ఈ నాలుగు ప్రధాన రహదారుల వెంబడి సెంట్రల్ మీడియన్లలో ఆకర్షణీయమైన మొక్కలు నాటడం, అత్యాధునిక ల్యాండ్స్కేపింగ్ పనులు చేపట్టడం ద్వారా నగర ప్రవేశ మార్గాలను ఆహ్లాదకరంగా మార్చవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి తక్షణమే సమగ్రమైన డిజైన్లు మరియు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీయూజీడబీసీ ప్రతినిధులకు సూచించారు. రహదారులతో పాటు నగరంలోని నగర ప్రజలకు మెరుగైన వినోదం, ఆహ్లాదం పంచేలా పార్కులలో పచ్చదనాన్ని పెంచడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై నివేదికలు ఇవ్వాలని

## అంబేద్కర్ జయంతి సందర్భంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఘన నివాళి



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో సంవత్సరాలు గడిచినా సమాజంలో కులవివక్ష పూర్తిగా అంతం కాలేదని, ఎక్కడో ఒకచోట వివక్ష, అరాచకాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమసమాజ నిర్మాణం జరగాలంటే కులవివక్ష పూర్తిగా తొలగిపోవాలని పేర్కొన్నారు.

సమాజంలోని ప్రతి వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవించే పరిస్థితి రావాలని, రాజ్యాంగంలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. అంబేద్కర్ చెప్పిన "బోధించు, సమీకరించు, పోరాడు" అనే సందేశాన్ని ఆదర్శంగా తీసుకుని వారి మార్గంలో నడిస్తే భారతదేశం మహోన్నత దేశంగా ఎదుగుతుందని తెలిపారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. హైమారావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగమని, భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సమాజ ప్రధాన లక్షణమని చెప్పారు. భారత సమాజ నిర్మాణానికి రాజ్యాంగమే కారణమని, అంబేద్కర్కు దేశం మొత్తం రుణపడి ఉందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా అధ్యక్షుడు సాయి విశ్వనాథ్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ టీచర్స్ కన్వీనర్ పి. లలితబాబు, గుంటూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎన్. వేణుగోపాలరావు, గుంటూరు నగర అధ్యక్షుడు కే.వి. రాఘవులు, ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు టి. రవి, నగర కార్యదర్శి కె. పూర్ణచంద్రరావు, ఐడీబీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రైడ్ అవుట్ బంకులు లేవు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** జిల్లాలో డ్రైడ్ అవుట్ బంకులు లేవని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. మంగళవారం రాత్రి మంగళగిరిలో పలు పెట్రోల్ బంకులను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 195 బంకులలో ఇంధనం అందుబాటులో ఉందని, ఎక్కడా డ్రైడ్ అవుట్ (ఇంధనం లేని) బంకులు లేవని స్పష్టం చేశారు. హెచ్.పి.సి.ఎల్, ఐ.ఓ.సి.ఎల్, బి.పి.సి.ఎల్ కంపెనీల అధికారులతో చర్చించామని, ఎటువంటి సమస్య ఉండదని అన్నారు. కొండపల్లి ఇంధన నిల్వల ప్రదేశాన్ని సందర్శించామని, ఇంధన నిల్వలు అందుబాటు పరిస్థితిని ఆరా తీసామన్నారు. ఇంధన నిల్వలు సరిపడా ఉన్నాయని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకావద్దని కోరారు. పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు.

# కమనీయం శ్రీవీరబ్రహ్మేంద్రుని మహాప్రసాదం

- మహా ప్రసాదంతో ముగిసిన 333వ ఆరాధన గురుపూజ మహోత్సవాలు
- మహా ప్రసాదం కోసం పోటెత్తిన భక్తులు
- ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మహా ప్రసాదం పంచిన మఠాధిపతులు శ్రీవీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు



**బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్):** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 333వ ఆరాధన గురుపూజ మహోత్సవాలు 23వ తేదీ నుండి మొదలై స్వాములవారి మహా ప్రసాద వితరణతో ఘనంగా ముగిశాయి మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మచ వెంకటాద్రి స్వాముల వారి ఆధ్వర్యంలో మేనేజర్ ఈశ్వరయ్య చారి పర్యవేక్షణలో కాబోయే మేనేజర్ పి పి యన్ ప్రసాద్ నిర్వహణ లో వారం రోజులు పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు మహా యజ్ఞయాగాలతో ఆలయ విద్యుత్ కాంత అలంకరణలతో అద్భుతంగా అంగరంగ వైభవంగా ఆరాధనా గురుపూజ మహోత్సవాలు జరిగాయి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మఠం అధికారులు అన్ని ఏర్పాట్లను చేసి భక్తులకు సౌకర్యాలను కల్పించారు

**కమనీయం వీరబ్రహ్మేంద్రని మహాప్రసాదం**

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాల మహా ప్రసాదం అది దక్కిన పూర్వజన్మ సుకృత భాగ్యమని ఎందరో భక్తుల ప్రగాఢ నమ్మకం అలాంటి మహా ప్రసాదం కోసం ఆరాధన గురుపూజ మహోత్సవాల్లో చివరి రోజు అయిన మహా ప్రసాద వినియోగం రోజు భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి మహా ప్రసాదం స్వీకరించి తమ తిరుగు ప్రయాణం చేస్తారు అంతటి విశిష్టత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మహా ప్రసాదానికి ఉంది

**మహా ప్రసాదానికి మఠాధిపతుల ప్రత్యేక పూజలు**

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాల సందర్భంగా చివరి రోజు భక్తులకు అందించే మహా ప్రసాదానికి మఠాధిపతులు శ్రీ వీర బ్రహ్మజ వెంకటాద్రి స్వాముల వారు వేద పండితుల మంత్రోచనాల మధ్య శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మహా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేశారు

**మహా ప్రసాదం కోసం పోటెత్తిన భక్తులు**

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన గురు పూజ మహోత్సవాల సందర్భంగా చివరి రోజు మహా ప్రసాదం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్యూ లైన్ లలో బారులు తీరారు స్వామివారి మహా ప్రసాదం తమకు దక్కిన భాగ్యమని ఆ మహా ప్రసాదం అందిన తర్వాతే తమ ప్రయాణం అనే విధంగా భక్తులు మహా ప్రసాదం కోసం వేచి ఉంటారు

**ముగిసిన ఆరాధన గురుపూజ మహోత్సవాలు**

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 333వ ఆరాధన గురు పూజ మహోత్సవాలు వారం రోజులపాటు అత్యంత వైభవంగా జరిగి చివరి ఘట్టమైన మహా ప్రసాద వినియోగంతో ముగిశాయి ఈ ఆరాధన గురుపూజ మహోత్సవాల కు సహకరించిన ఉభయ దాతలకు భక్తాదులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మఠం యాజమాన్యం వారు కృతజ్ఞతలు తెలిపారు

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467